ప్రజాశక్తి

శుక్రవారం 16 మే 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

పడమర దిశగా పయనం

- రాజధాని విస్తరణపై వేగంగా అడుగులు
- సమీకరణకు గ్రామాల ఎంపికపై కసరత్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని విస్తరణపై ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. రాజధాని అవసరాలకు అదనంగా 44 వేల ఎకరాల సమీకరణకు అధికారులు అంతర్గత ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తూర్పుదిశలో ఉన్న రాజధాని విస్తరణ అంతా పడమర వైపునకు వెళ్తోంది. తూర్పులో ఉన్న ఎన్‌టిఆర్ జిల్లాలో ఎటువంటి భూ సమీకరణపై దృష్టిసారించడం లేదు. గుంటూరు జిల్లాలోనే పడమర ప్రాంతంలోని అమరావతి, తాడికొండ, పెదకాకాని, మంగళగిరి, పెదకూరపాడు మండలాల వైపు ఎక్కువగా దృష్టి కేంద్రీకరించారు. అమరావతి మండలంలో తొలుత ఐదు గ్రామాలకు పరిమితం అవుతుందని భావించిన భూ సమీకరణ తాజాగా మరో 10 గ్రామాలనూ ఎంపిక చేసినట్టు తాజా సమాచారం. మొత్తం 32 వేల ఎకరాలను అమరావతి మండలంలోనే తీసుకోనున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఎంపిక చేసిన వైకుంఠపురం, పెదమద్దూరు, కర్లపూడి, యండ్రాయి తదితర గ్రామాల్లో గ్రామసభలను పూర్తి చేశారు. తాజాగా అమరావతి మండలంలో అమరావతి, ధరణికోట, ఉంగుటూరు, నెమలికల్లు, మండేపూడి, నరుకుళ్లపాడు, లింగాపురం, ముత్తాయపాలెం, దిడుగు, పొందుగల, పెదకూరపాడు మండలం బలుసుపాడు, కంభం తదితర గ్రామాలను కూడా ఎంపిక చేసినట్టు తెలిసింది.



2015లో నిర్వహించిన భూ సమీకరణలో మినహాయించిన వడ్డమాను, పెదపరిమి, హరిశ్చంద్రపురం గ్రామాలను కూడా తాజాగా ఎంపిక చేశారు. మరోవైపు రైల్వే లైను, విమానశ్రయం, పారిశ్రామిక అవసరాల పేరుతో 44వేల ఎకరాల సమీకరణకు తాడికొండ మండలాన్ని కూడా ఎంపిక చేయడంతో ఈ మండలంలోని పలు గ్రామాల్లో ఇప్పటికే పలువురు ప్రముఖులు తక్కువ ధరకు భూములు కొనుగోలు చేశారు. ప్రధానంగా తాడికొండ మండలం బండారుపల్లి, పాములపాడు, రావెల, పొన్నేకల్లు ప్రాంతంలో విమానాశ్రయం, రైల్వే ట్రాక్ వస్తుందన్న సమాచారంతో సమీకరణలో భూములు ఇస్తే రాజధానిలో ఎక్కువ విలువైన రిటర్నబుల్ ప్లాట్లు వస్తాయన్న ఆశతోపలువురు అతి తక్కువ ధరకు ఉన్న భూములు కొనుగోలు చేశారు. తాడికొండ ప్రాంతంలో ఇప్పటికే భారీగా ధరలు పెరిగి ఉండటంతో ఎక్కువ మంది రైతులు సమీకరణలో భూములు ఇచ్చేందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం తాడికొండలో పరిమితంగా సమీకరణ చేసి అమరావతి మండలం వైపు దృష్టి సారించింది.

అయితే రాజధాని అమరావతిలో 10 ఏళ్ల క్రితం ఇచ్చిన భూములకే ఇంతవరకు రిటర్నబుల్ ప్లాట్లు తమ చేతికి అందలేదని ఈదశలో మరో విడత సమీకరణలో భూములు ఇస్తే ఎప్పటికి తమకు దక్కుతాయన్న ఆందోళన అమరావతి, తాడికొండ మండలాల రైతుల్లో నెలకొంది. రాజధాని విస్తరణ ప్రతిపాదనపై అధికారిక ప్రకటన కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రాజధాని పరిసర మండలాల్లో భూ సమీకరణ చేయడం వల్ల తమ భూముల ధరలు తగ్గుతాయని, తాము ఇప్పట్లో విక్రయించుకోలేమని మొదటి విడత భూ సమీకరణలో భూములిచ్చిన 29 గ్రామాల రైతులు ఆందోళనలో ఉన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వేలైను, వాణిజ్య అవసరాలు, తక్కువ ధరకు పారిశ్రామిక వేత్తలకు భూములు ఇచ్చేందుకు కేవలం 10 వేల ఎకరాలు తక్షణం అవసరం అని మంత్రి నారాయణ ఇటీవల ప్రకటించారు. దీంతో ఏ ప్రాంతంలో ఎంత భూమి తీసుకుంటారో.. ఏయే గ్రామాలను అధికారికంగా ఎంపిక చేస్తారో తెలియక తాడికొండ, అమరావతి, పెదకాకాని తదితర మండలాల రైతులు ఆందోళనలో ఉన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నాలో రైతులు, సంఘాల నాయకులు

నల్లబర్లీని రూ.15-18 వేలకు కొనాల్సిందే

- ప్రభుత్వాల విధానాలతో దయనీయంగా సాగుదార్ల పరిస్థితి
- ప్రభుత్వం స్పందించకుంటే చలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పిలుపు
- పల్నాడు కలెక్టరేట్ వద్ద రైతు, కౌలురైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పొగాకు కొనుగోలు కంపెనీ ప్రతినిధుల మాటలు నమ్మి నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు ఇప్పుడు కంపెనీ తీరు, ప్రభుత్వ విధానాలతో నిలువునా మునిగిపోతున్నారని కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు, రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. పొగాకును ఎట్టి పరిస్థితుల్లోనూ రూ.15-18 వేల వరకు కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై నరసరావుపేటలోని కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ గతేడాది ధర ఆశాజనకంగా ఉండడం, కంపెనీ ప్రతినిధులు గ్రామాల్లో తిరిగి రైతులను సంప్రదించి నల్లబర్లీ సాగు చేస్తే మంచి ధర చెల్లిస్తామని నమ్మించడంతో ఎక్కువ మంది నల్లబర్లీ సాగుచేశారని చెప్పారు. పంట చేతికి వచ్చాక కంపెనీలు మొత్తం సిండికేట్‌గా ఏర్పడి రైతులను లూటీ చేసేందుకు సిద్ధమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీలు రైతులను మోసం చేస్తుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందని మండిపడ్డారు. పర్చూరు, ఇంకొల్లు తదితర ప్రాంతాల్లో పొగాకు సాగుదార్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ప్రభుత్వం స్పందించాలంటు ▶ 2లో



సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో గందరగోళం

రాజధానికి భూ సమీకరణపై స్పష్టతివ్వాలి : రైతు సంఘం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ల్యాండ్ పూలింగ్ పేరుతో మరో 44 వేల ఎకరాల వ్యవసాయ భూమిని తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్న క్రమంలో రైతులు గందరగోళానికి గురవుతున్నారని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు అన్నారు. మండలంలోని కాజా గ్రామంలో రైతుసంఘం నాయకులు ప్రతాపరెడ్డి అధ్యక్షతన రైతుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ భూ సమీకరణ పేరుతో రాజధాని కోసం గతంలో తీసుకున్న 33 వేల ఎకరాలను సంస్థలన్నిటికీ ధారాధత్తం చేశారని, అందులో 2వేల ఎకరాలే మిగిలినట్లు తెలుస్తోందని చెప్పారు. ఇంకా 44 వేల ఎకరాలను తీసుకోవాలనే ప్రయత్నం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. భూమిని సమీకరించి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేస్తోందనే అనుమానం వ్యక్తం చేశారు. రాజధానికి, భూ సమీకరణకు చట్టబద్ధత లేదని, దీనివల్ల అనేక సమస్యలు వస్తున్నాయని గతంలోను చెప్పారని, అయినా ఇదే తరహా సమీకరణ వల్ల అనేక సమస్యలు వస్తాయని చెప్పారు. ప్రభుత్వాలు ▶ 2లో

తురకా కిషోర్‌కు రిమాండ్

గుంటూరు జైలుకు మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తరలింపు

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్‌ను రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి గురువారం తీసుకొచ్చిన మాచర్ల పోలీసులు పట్టణంలోని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. చల్లా శివకుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పీటీ వారెంట్‌తో కోర్టులో హాజరుపరచగా ఈనెల 29వ తేదీ వరకు జడ్జి రిమాండ్ విధించారు. దీంతో కిషోర్‌ను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. కిషోర్ హత్యాయత్నం, లాండ్ గ్రాబింగ్ కేసులో నిందితుడిగా ఉన్నారు.

పారిశ్రామికవేత్తలకు టిడిపి బెదిరింపులు

అప్పుల ఊబిలో రాష్ట్ర ప్రభుత్వం : మాజీ మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఏడాది పాలన తిరోగమనంలో సాగుతోందని మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. గుంటూరులోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి కొత్తపరిశ్రమలు తీసుకురాకపోగా ఉన్నపరిశ్రమలపై కుట్రలు చేస్తూ వారిని రాష్ట్రం వదిలి పారిపోయేలా బెదిరిస్తున్నారని, సజ్జన్ జిందాల్, గోవిందప్ప బాలాజీ వరకు వేర్వేరు కారణాలతో ప్రభుత్వ పెద్దలు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంతో మంది పారిశ్రామిక వేత్తలను స్థానిక టిడిపి నాయకులు బెదిరిస్తుండడంతో చాలా పరిశ్రమలు మూతపడుతున్నాయన్నారు. ఎన్నికల ముందు ప్రజలను నమ్మించేందుకు అనేక హామీలిచ్చారని, 50 ఏళ్లకే పింఛన్లు ఇస్తామన్నారని, ఇప్పుడు వీటినుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు అక్రమ కేసులతో కాలక్షేపం చేస్తున్నారని అన్నారు. సంపద సృష్టించి ప్రజల ఆదాయాన్ని పెంచుతామని చెప్పినా రాష్ట్ర ప్రజలను అప్పుల పాల్జేజి ప్రభుత్వం కూడా అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుకు ఇచ్చిన ప్రాధాన్యం అభివృద్ధి, సంక్షేమంపై కన్పించడం లేదని ఎద్దేవ చేశారు. అభివృద్ధి ఏమీ చేయకుండానే ఏదో చేసేసినట్టు ప్రచారం చేసుకోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నారు. అమ్మకం పన్ను, స్టాంపు డ్యూటీ ద్వారా వచ్చిన ఆదాయం 2924-25లో రూ.1,053 కోట్లు తగ్గిందని తెలిపారు. ఆర్థిక సంక్షోభం వల్ల ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. విద్యా, వైద్య, సంక్షేమ పథకాలకు వెచ్చిస్తున్న వ్యయం కూడా బాగా తగ్గించారని తెలిపారు.

ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి పెమ్మసాని



7లో

సర్వేతోనే భూ వివాదాలు పరిష్కారం : కేంద్రమంత్రి పెమ్మసాని



సమావేశంలో మాట్లాడుతున్న చాంద్‌బాషా

12వ వేతన సవరణ కమిటీని నియమించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగులకు ఇవ్వాల్సిన 12వ పిఆర్‌సి కమిటీని రిటైర్డ్ జడ్జితో ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో 28 శాతం ఐఆర్ ప్రకటించాలని, లేదంటే నేరుగా 32 శాతం పెంపుదలతో వేతన సవరణ చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చాంద్‌భాషా కోరారు. గురువారం అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చాంద్‌భాషా మాట్లాడుతూ వేతన సవరణ లేకపోవటం వల్ల ఇప్పటికే ఉద్యోగులు 2 సంవత్సరాలు పిఆర్‌సి నష్టపోయారన్నారు. జూన్ 5న విజయవాడలో జరిగే అసోసియేషన్ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్సనర్ల సమస్యలపై చర్చించి, తగు నిర్ణయాలు చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు చాంద్‌బాష, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, జిల్లా ఉపాధ్యక్షులు విజయబాబు, మురళి, కోశాధికారి పోతురాజు, నగరశాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య తాలూకా అధ్యక్షులు పాల్గొన్నారు.

ఏపీజిఈఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

జూన్ 5వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి అందరూ హాజరు కావాలని జిల్లా ఐక్యవేదిక సభ్యులు కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద గురువారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు ఈ కార్యక్రమం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక రంగానికి చెందిన పెన్షన్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అందే బాలచంద్రమౌళి వి సుబ్బారావు మండల పరిపాలనాధికారి వి చంద్ర మోహన్ ఈవో పి ఆర్ డి జవహర్లాల్ నెహ్రూ సీనియర్ అసిస్టెంట్ సాంబశివరావు సిబ్బంది నజీర్ అనురాధ గ్రామ కార్యదర్శిలు రాంకుమార్ రవి, వెంకట్రావు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరి అవలంబిస్తున్న ఆర్టీసీ డీఎం

ప్రజాశక్తి - మంగళగిరి

ఏపీఎస్‌ఆర్టీసీ మంగళగిరి డిపో మేనేజర్ ఉద్యోగుల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య విమర్శించారు. ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ మంగళగిరి డిపో సెక్రటరీ వి. నాగేశ్వరరావు సస్పెన్షన్ ను వ్యతిరేకిస్తూ ఆయనను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలు మంగళగిరి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట గురువారం ఈ దీక్షలను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రారంభించారు. దీక్షలో కూర్చున్న వారికి ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, రాచకొండ శివ, ఏపీ టీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల పట్ల పోరాడుతుందని తెలిపారు. ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్కే కరీముల్లా, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, గుంటూరు వన్ డిపో కార్యదర్శి రత్నాకర్, గౌరవ అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ ఏఐటీయూసీ నాయకులు బాపనపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నల్లబర్లీని రూ.15-18 వేలకు కొనాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఎంతమంది చావాలని ప్రశ్నించారు. ఇటీవల ఉద్యాన పంటలపై సమీక్షించిన సిఎం చంద్రబాబు ప్రతి ఎకరాకు రూ.లక్ష ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెబుతున్న మాటలు గారడి మాటలను తలపిస్తున్నాయన్నారు. కనీసం రైతులకు పెట్టుబడులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పంటలకు ధరలు పడిపోతుంటే ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం కౌలు రైతుల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. ముందస్తు కౌలు చెల్లించి సాగు చేస్తున్న వారికి రాయితీలేమీ దక్కడం లేదన్నారు. మంత్రులు సమీక్షలు పేరిట కాలయాపన చేస్తున్నారని కంపెనీలకు ప్రభుత్వం తొత్తుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మంత్రులు సమీక్ష చేసిన ప్రతిసారీ ధరలు ఇంకా తగ్గుతాయని కొనుగోలు ఆలస్యం అవుతాయని కంపెనీలు రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వివరించారు.కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో వందేళ్ల చరిత్రలో పండించిన పొగాకులో 30 శాతం మాత్రమే భారతదేశంలో వినియోగిస్తున్నారని, 70 శాతం విదేశాలకు ఎగుమతి చేస్తున్నారని తెలిపారు. అయినా ఎగుమతి చేసే పొగాకును కంపెనీలు ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. కొద్ది రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించిందని ఇప్పటికైనా పొగాకును అమ్ముకోకుంటే రైతులకు తీవ్రనష్టమని తెలిపారు. దీనిపై రెండు నెలలుగా ఆందోళనలు జరుగుతున్నా ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు రాకపోతే నెలాఖరులో చలో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి పిలునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ, రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో రైతుల్లో గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

మారితే ఆ సమీకరణ మరింత జటిలమయ్యే అవకాశం ఉందన్నారు. తాజా సమీకరణకు కొంతమంది పెద్ద రైతులు సానుకూలంగా ఉన్నా 70 శాతం చిన్న సన్నకారు రైతులు ఉన్నారని, వారంతా గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. అన్ని వేల ఎకరాలను సమీకరించడం, తాకట్టు పెట్టడం, సంస్థలకు ధారాదత్తం చేయడం చేయడం వంటి వాటిని రైతులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రాజధాని నిర్మాణానికి చట్టబద్ధత కల్పించాలని, ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. గతంలో 29 గ్రామాల్లో తీసుకున్న భూములను ఇంత వరకూ అభివృద్ధి చేయలేదని, మళ్లీ వేల ఎకరాల భూములు సమీకరిస్తే గతంలో ఇచ్చిన భూములకు ధరలు రావనే భయాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారన్నారు. భూసమీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, నాయకులు తమ్మా ప్రసాదరెడ్డి, సత్యమారెడ్డి, గోపాలరెడ్డి, బి.కోటేశ్వరి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సిపిఎం నేత సింహాద్రి వాసుదేవారెడ్డి వర్ధంతి సభలో వక్తలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నదని ఇకపై ఇచ్చిన ఎన్నికల హామీలపై దృష్టి సారించి వాటిని అమలు పరచాలని పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు పేర్కొన్నారు. మండలంలోని కాజా గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు సింహాద్రి వాసుదేవారెడ్డి 16వ వర్ధంతి, తాడిబోయిన వీరస్వామి నాలుగో వర్ధంతి సభను కాజా గ్రామ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. తొలుత వారి చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్ధంతి సభకు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి అధ్యక్ష వహించారు. సభలో రామారావు మాట్లాడుతూ వాసుదేవా రెడ్డి, వీరస్వామి లు పేదలకోసం చేసిన కృషిని కొనియాడారు. వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పనిచేయాలని సూచించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ట్రంప్ సుంకాలపై సుంకాలను పెంచేసి, నేడు కంగుతిని మరల తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మన దేశానికి చెందిన పౌరులను, విద్యార్థులను బేడీలు వేసి మరి ఇండియాకి నెట్టివేశారని కానీ కేంద్రం మాత్రం చోద్యం చూసిందన్నారు. పహల్గాం దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అదే క్రమంలో భద్రత వైఫల్యాలను కూడా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత సున్నితమైన ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేయాలన్నారు. పాకిస్తాన్ పై యుద్ధం ట్రంప్ చెబితే ఆపివేయడం వెనుక గల ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. కేంద్ర వక్ఫ్ బోర్డు చట్టంలో మార్పులు చేస్తూ ముస్లింల ఆర్థిక మూలాలపై దాడి చేయాలని ప్రయత్నం చేస్తుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అనేక కులాలు, మతాలు ఉన్నాయని అందుకే లౌకిక రాజ్యాంగంగా మనం పేర్కొంటున్నామని కానీ నేడు అందుకు భిన్నమైన వాతావరణ పరిస్థితులును బిజెపి ఆర్ఎస్ఎస్ లు కల్పిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో టిడిపి పేర్కొన్న విధంగా ఉచిత ఇసుక అందుతుందా.. లేదా మద్యం అమ్మకాలలో వాటాలు ఎలా ఉన్నాయో ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. అనేకచోట్ల స్థానిక నేతలకు ప్రజాప్రతినిధులకు వాటాలు వెళ్లాల్సిన పరిస్థితులు నేడు దాపురించాయన్నారు. వీటన్నిటికీ వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యమై ప్రజా సమస్యలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ రాజధానికి మరో 44 వేల ఎకరాలు సేకరణ అంటూ సమీకరణ అంటూ చేస్తున్న ప్రకటనలు అయోమయానికి గురిచేస్తున్నాయని చెప్పారు. దీనిలో 75 శాతానికి పైగా చిన్న సన్నకారు రైతులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారని వారంతా ఎలా బతకాలో చెప్పాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తమ్మా ప్రసాద్ రెడ్డి, భీమిరెడ్డి కోటేశ్వరి, ఎస్. నిర్మల, కారుమూరు మాధవ రెడ్డి, పేరి రెడ్డి, అప్పికట్ల ప్రకాషరావు, ఎ. పున్నయ్య, అంజి రెడ్డి తదితరులు నివాళులు అర్పించారు.


వాసుదేవారెడ్డి, వీరాస్వామి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న పాశం రామారావు తదితరులు

చాకిరి బారెడు... జీతం మూరెడు

తాడేపల్లి పట్టణంలో 300 మంది కార్మికులు అవసరం - పనిలో 150 మంది మాత్రమే

ప్రజాశక్తి - తాడేపల్లి

తెలతెల వారుతుండగానే ఉదయం 4:30 గంటలకు రోడ్డు మీద హడావుడిగా తమ విధులకు వడివడిగా అడుగు లేస్తూ పరిగెడుతుంటారు. పట్టణంలోని రోడ్లన్నీ అద్దంలో శుభ్రం చేసి, మురుగు కాలవలో నీరు పారటానికి వీలుగా అడ్డుపడిన చెత్తను తొలగించి, ప్రజలందరికీ ఆరోగ్యాన్ని పంచుతున్న పారిశుధ్య కార్మికులకు నేటికీ ఎదుగు బొదుగు లేని జీతాలతోనే సంసారాన్ని నెట్టుకొస్తున్నారు. మహిళలు పురుషులు తేడా లేకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ పాలక వర్గాలు పెడచెవిన పెడుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని చెప్పిన ఆదేశాన్ని ప్రభుత్వాలు అమలు చేయడం లేదు. ఇప్పటికీ మున్సిపల్ రంగంలో రెండు రకాలగా కార్మికులకు జీతాలు అందుకుంటున్నారు. సిఐటియు లాంటి కార్మిక సంఘాలు పోరాటం ఫలితంగా ఆప్కాస్‌లో ఉన్న కార్మికులకు రూ.21000 జీతం అందుతుండగా, కాంట్రాక్టు బేస్డ్ మీద పనిచేసే కార్మికులకు మరీ దారుణంగా 12 వేల రూపాయలు మాత్రమే అందుతున్నాయి. పెరిగిన ధరలతో అందుతున్న జీతాలకు పొంతన లేక కార్మికులు నెల నెల అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. కాంట్రాక్టర్ కింద పనిచేసే కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్ జమ అవుతుందో, లేదు కూడా తెలియని పరిస్థితి నెలకొని ఉంది. తాడేపల్లి పట్ట ణంలో 300 మంది కార్మికులు పనిచేయాల్సి ఉండగా 150 మంది కార్మికులతో పారిశుధ్య పనులు చేపిస్తున్నారు. పని భారం సగానికి సగం పెరిగిన జీతాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉందని కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2013లో అప్పటి ప్రభుత్వం జీవో ఆర్ టి నెంబర్ 16 15 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా మున్సిపల్ పారిశుధ్యం మరియు ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు జీతాలు ఇవ్వాలని జీవో విడుదల చేసిన నేటికీ అమలు చేయలేదని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో మున్సిపల్ కార్మికులతో పాటు చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించటానికి ఉపయోగించే క్లాప్ ఆటో డ్రైవర్ లకు ఇచ్చే రూ.15 వేల జీతం కూడా సరైన సమయానికి ఇవ్వటం లేదని వాపోతున్నారు. బ్రిటిష్ కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోట్ల పేరుతో కార్మిక హక్కులను కాల రాయడానికి ప్రయత్నిస్తుందని ట్రేడ్ యూనియన్ నాయకులు విమర్శిస్తున్నారు. వారానికి 48 గంటలు పని చేయాల్సి ఉండగా ప్రస్తుతం దాన్ని తొంభైగంటలుగా చేయడాన్ని కార్మిక సంఘాలు తప్పుపడుతున్నాయి. న్యాయంగా తమ కష్టానికి తగిన ఫలితం రావాలని అడుగుతున్న కార్మికులను ఇష్టమైతే పనిలో పెట్టుకోవడం లేదంటే తొలగించడం అంత కాంట్రాక్ట్ ఇష్టానికి వదిలేసి కార్మికులకు పాలక పార్టీలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయి. తెల్లవారు జామున లేచి పట్టణానంత శుభ్రం చేస్తున్న పరిశుధ్య కార్మికులకు, ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు, క్లాప్ ఆటో డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం అమలు జరపాలని, ఆప్కాస్ లో, చేరని కార్మికులను చేర్చి, సుప్రీం తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ అమలు జర పాలని కార్మికులు డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్నారు.



తాడేపల్లి పట్టణంలోని కొత్తూరులో మురుగు తొలగిస్తున్న కార్మికులు (ఫైల్‌ఫొటో)



కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించాలి



నిరసనలో పాల్గొన్న కార్మికులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అధికారులు, ప్రజాప్రతినిధులు నియంతఅత్వ పోకడలు వీడి కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అమరారపు సాల్మన్ డిమాండ్ చేశారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని విధుల నుండి తొలగించిన 36 మంది కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకుని రూ 21 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన ఆందోళన గురువారం 57 వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ కార్మికుల పట్ల సానుకూల దఅక్పదంతో వ్యవహరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆప్కాస్ ఉన్నప్పటికీ ఔట్ సోర్సింగ్ కార్మికుల మంటూ నెలలో 30 రోజులు పని చేసినా 10 నుండి 15 రోజులకు మాత్రమే 6 ఏళ్లుగా విధులు నిర్వహించామని చివరికి విసిగి వేశారి తప్పని పరిస్థితుల్లో నిరవధిక సమ్మెకు పూనుకున్నామన్నారు. 57 రోజులుగా పోరాటం చేస్తున్నామని, వివిధ రూపాలలో నిరసన ప్రదర్శనలు చేశామని అయినప్పటికీ జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం తమ స్థానంలో బయటి వ్యక్తులకు రూ 700 చెల్లించి పారిశుధ్య పనులు చేయిస్తున్నారని అవే వేతనాలు తమకు ఇవ్వండని అడుగుతుంటే వివక్ష ఎందుకన్నారు. పట్టణంలో అన్ని వీధులను పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నా కష్టాన్ని గుర్తించకుండా నియంతఅత్వ ధోరణి అవలంబించడం దారుణమన్నారు. పారిశుధ్య కార్మికులు తమ సమస్యలను తెలియజేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. తొలగించిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకుని సమాన పనికి సమాన వేతనం వారాంతపు, పండగలు, ఇతర ప్రభుత్వ శెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రూ.50.5 కోట్లతో జానపాడు రైల్వే ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన

ఔప్రజాశక్తి - పిడుగురాళ్ల

పట్టణంలోని జానపాడు రోడ్డులో 50.5కోట్ల రూపాయిలతో రైల్వే ఓవర్ బ్రిడ్జి శంఖుస్థాపన కార్యక్రమం గురువారం నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణబాబు లు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం వలన జానపాడు, జూలకల్లు, పందిటివారిపాలెం,గుత్తికొండ అనేక గ్రామాలకు ఉపయోగం కలుగుతుందని అన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని, జానపాడు మరియు పరిసర గ్రామ ప్రజలు ఈ మార్గం నుండి నిత్యం అనేక పనులు నిమిత్తం వెళ్తుంటారని రైల్వే గేటు పడటం వల్ల సుమారు అరగంటకు పైగా వేచి చూడాల్సి ఉంటుదని బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ఈ సమస్యలు మెత్తం తీరుతాయని జానపాడు గ్రామం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్

నోటీసు

IN THE COURT OF THE HON'BLE IVth ADDL. CIVIL JUDGE(SENIOR DIVISION) :: GUNTUR

E.P. 101/2024 IN O.S.No.:179/2022

Between:

మాదాల సునీత ...పిటీషనర్ / వాది

మరియు

నాగినేని రమేష్, S/o.సాంబశివరావు, డోర్ నెం.5-31, దోసపాలెం, పెదపలకలూరు గ్రామం, గుంటూరు(మం& జిల్లా). ... రెస్పాండెంట్ / ప్రతివాది

పై నెంబరు దావా దాఖల E.P.No.101/2024లో షెడ్యూలాస్థి వేలం షరతులు నిర్ణయించు నిమిత్తం శ్రీ కోర్టువారు C.P.C. ఆర్డర్ 21 రూల్ 66 నోటీసును, సదరు పిటీషన్ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా వంపించిననూ, మీరు తీసు కొనక కాలయావన చేసినందున.శ్రీ కోర్టువారు మీకు సబ్స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా సదరు ఆర్డరు ప్రకారం మీరు **ది.25-6-2025 ఉ॥గం॥ 10-30ని.**లకు పై తెల్పిన కోర్టునకు మీరు స్వయంగా గాని, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరైన మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపరచడమైనది.

షెడ్యూలు:1వ అయిటం: గుంటూరు డి॥, నల్లపాడు సబ్ డి॥, యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పెదపలకలూరు గ్రామ డి.నెం.565రు. య.24-30సెంట్లు మింజుమలె చ.గ.19లు స్థలమునకు హద్దులు:తూర్పు: నాగినేని శివశంకరరావు వగైరాల ఆస్తి హద్దు, దక్షిణం:నాగినేని శివశంకర రావు గారి ఆస్తి హద్దు,పడమర : పంచాయితీ రోడ్డు హద్దు, ఉత్తరం:నాగినేని ఆదినారాయణ గారి ఆస్తి హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ.19లు లేక చ.మీ. 15-88 ర్లు స్థలమున్నూ,

2వ అయిటం:గుంటూరు డి॥, నల్లపాడు సబ్ డి॥, యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పెదపలకలూరు గ్రామ డి.నెం.565రు. య.24-30సెంట్లు మింజుమలె చ.గ.111లు స్థలమునకు హద్దులు:తూర్పు:నాగినేని ఆదినారాయణ గారిఆస్తి హద్దు,దక్షిణం:సర్కారుడొంక హద్దు, పడమర:నాగినేని భువనేశ్వరరావు వగైరాల ఆస్తి హద్దు,ఉత్తరం :అ.8లు వెడల్పు గల నడవ దారి వెంబడి నాగినేని కోటమ్మ గారి స్థలము హద్దు.ఈ హద్దుల మధ్య చ.గ.111లు లేక చ.మీ.92-80ర్లు స్థలమున్నూ.

3వ అయిటం:గుంటూరు డి॥, నల్లపాడు సబ్ డి॥, యిలాకా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన పెదపలక లూరు గ్రామ డి.నెం.565రు.య.24-30సెంట్లు మింజుమలె చ.గ.36లు స్థలము అందలి డోరు నెం.5-78రు గల పెంకుటిల్లు స్థలమునకు హద్దులు:తూర్పు:నడవ దారి హద్దు,దక్షిణం: నాగినేని కిరణ్ కుమార్ గారి ఆస్తి హద్దు,పడమర:కందుల పోతురాజు గారి ఆస్తి హద్దు,ఉత్తరం:నాగినేని ఆదినారాయణ గారి ఆస్తి హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ.36లు లేక చ.మీ.30-09ర్లు స్థలము అందలి పెంకుటిల్లు సదరు యింటికి సంబంధించిన కలప్ప, కప్పు, ద్వారాబంధములు, వగైరా యావద్విశిష్టములతో సహా,

4వ అయిటం:గుంటూరు డి॥, నల్లపాడు సబ్ డి॥, యిలాకా చిన పలకలూరు పంచాయితీ ఏరియాలో చేరిన చిన పలకలూరు గ్రామ డి.నెం.117/ఏరు. బాపతు య.0-87శెంట్లు లో నూతన రైల్వే ట్రాకు క్రింద పోను మిగిలిన య.0-29 శెంట్లులో చ.గ. 290-4లు స్థలమునకు హద్దులు: తూర్పు : గల్లా కృష్ణారావు గారి ఆస్తి హద్దు, దక్షిణం:నాగినేని పున్నారావు గారి ఆస్తి హద్దు,పడమర: రైల్వే వారి స్థలం హద్దు, ఉత్తరం:నాగినేని కోటమ్మ గారి ఆస్తి హద్దు,ఈ హద్దుల మధ్య చ.గ.290-4లు లేక చ.మీ. 242-80ర్లు స్థలము మాత్రము.

(శ్రీ కోర్టువారి అనుమతితో) వాయిదా తేది :**25-6-2025**

వల్లూరి చంద్రహాస్, షేక్ రహంతుల్లా

పిటీషనర్ / వాది తరపున అడ్వకేట్స్, బ్రాడీపేట, గుంటూరు. సెల్:9849238958

సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే యరపతినేని



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

నియోజక వర్గంలో ఉన్న సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు కోరారు. పట్టణంలోని మార్కెట్ యార్డు నందు గురువారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబులతో కలిసి గురజాల నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు నియోజక వర్గ స్థాయిలో సమీక్ష సమావేశాలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలు గురజాల, పిడుగురాళ్ళ, దాచేపల్లిలో పారిశుద్ధ్య నిర్వహణ, గ్రామాల్లో సాగునీరు, తాగు నీటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. నూతన రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను వివాద రహితంగా నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించాలని ఎంపీ లావు శ్రీకఅష్ణ దేవరాయలు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్వో మురళి, డీఎఫ్వో కఅష్ణప్రియ, జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, గుంటూరు.

ఓ.యస్. నెం. 1636/2023

కొండమడుగుల సంజీవరెడ్డి .... వాది

మరియు

ఆత్మకూరి రామారావు .... ప్రతివాది

పై కోర్టులో పై వాది ప్రతివాది అయిన ఆత్మకూరి రామారావు గారిపై ప్రతివాది వాది వద్ద నుండి ది. 29-9-2020న అప్పుగా రూ.10 లక్షలు తీసుకొని అదే తేదీన వాది పేర ప్రోనోటు వ్రాయించి ఇచ్చి సదరు బాకీ తీర్మానించనందున పై కోర్టులో పై దావా దాఖలు చేసియున్నారు. కాని ప్రతివాది అయిన మీరు సదరు దావా నోటీసులు తీసుకోకుండా తప్పించుకు తిరుగుతున్నందున ప్రతివాదికి యీ పేపరు ద్వారా తెలియపరచుటకు శ్రీ కోర్టువారు ఆదేశించినారు. కావున పై కోర్టుకు మీరు ది. 20-6-2025 ఉదయం 10-30 గం.లకు హాజరై మీ ఆక్షేపణలను తెలియపర్చ గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానింపబడును.

(బై ఆర్డర్)

గుంటూరు.

ది.14-5-2025

భీమవరపు సాంబిరెడ్డి, అడ్వకేటు, గుంటూరు

MACHERLA MUNICIPALITY

E-Procurement Tender Notice Roc.No.250/2019/E1, Dt.13-5-2025

NIT No.01/2025-26 to 01/2025-26 (One work Only)

15th FC United Grant 2020-21 - 2nd Instalment - Rs. 56.67 Lakhs

Further details can be seen at 'e' procurement Market Place in www.apeprocurement.gov.in officer inviting bids commissioner, Macherla Municipality, Macherla, Andhra Pradesh.

Ph : 9849905838.

Sd/-D.VenuBabu,
Commissioner, Macherla Municipality.

ఘనంగా శ్రీ అంకాల పరమేశ్వరి తిరునాళ్ల

ప్రజాశక్తి-ఈపూరు



మండలంలోని కొచ్చర్ల గ్రామంలో అంకాల పరమేశ్వరి తిరుణాల గురువారం ఘనంగా జరిగింది.చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై పూజలు చేశారు. కొండ్రముట్ల, కొచ్చర్ల గ్రామస్తులు ఆరు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేయగా వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐఎం ఉమామహేశ్వరావు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

18న జిల్లా పవర్ లిఫ్టింగ్ ఎంపికలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఈనెల18 తేదీన గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఫిట్ జోన్ జిమ్ లో గుంటూరు జిల్లా సబ్ జూనియర్, జూనియర్,సీనియర్, మాస్టర్స్ ఎక్వ్యాప్డ్ పవర్ లిఫ్టింగ్ (మెన్ అండ్ ఉమెన్) మరియు బెంచ్ ప్రెస్ చాంపియన్షిప్ ఎంపిక (సెలక్షన్) పోటీలు నిర్వహిస్తారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయ భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధానిలు గురువారం తెలిపారు. ఈ నెల 31 నుండి జూన్ 2వ తేదీ వరకు ఒంగోలులో జరిగే పోటీలలో గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ టీమ్ ఎంపిక చేస్తారన్నారు.

పిడుగుపడి మహిళ మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు



మండలంలో బుధవారం సాయంత్రం పిడుగు పడి ఒకరు మఅతి చెందగా, మరో ఇద్దరు స్పృహ కోల్పోయి ప్రాణాపాయం నుండి బయటపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కారుచోల గ్రామానికి చెందిన 15 మంది మహిళలు మిర్చికోతలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో సాయంత్రం సుమారు 5 గంటలకు ఉరుములు, మెరుపులు రావడంతో పనులు నిలుపుదల చేసి ఇళ్లకు వెళ్లాలని పొలం నుండి రోడ్డుపై ఉన్న ఆటో వద్దకు బయలు దేరారు. కొందరు వడివడిగా ముందుకు వెళ్లగా వెనుక వస్తున్న వారికి సమీపాన పిడుగు పడిన భారీ శబ్దం వినిపించింది. దీంతో ముగ్గురు మహిళలు కింద పడిపోయారు. రోడ్డుపైకి వచ్చిన మహిళలు వెనక వారు ఇంకా రాలేదని వెళ్లి చూడగా ముగ్గురు మహిళలు పొలంలో పడిపోవడం గమనించి కేకలు వేయగా, రైతులు పరుగున వచ్చి చూశారు. వారిలో షేక్ పర్వీన్(35) అనే మహిళ చెవుల నుండి రక్త కారి సంఘటనా స్థలిలోనే మృతి చెందగా, మరో ఇద్దరి చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

గంజాయి కేసులో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్



ముద్దాయిని అరెస్ట్ చేసిన రూరల్ ఎస్ఐ ఆనంద్

గంజాయి కేసులో తప్పించుకు తిరుగుతున్న ముద్దాయిని తెనాలి తాలూకా పోలీసులు అరెస్ట్ చేశారు. తెనాలి తాలూకా పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ఐ ఆనంద్ వివరాలు వెల్లడించారు. స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన గండికోట గోపి అలియాస్ పవన్ కళ్యాణ్‌పై 2021లో తెనాలి తాలూకా పోలీస్ స్టేషన్లో గంజాయి కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. 2023 నుండి కోర్టు వాయిదాలకు డుమ్మా కొట్టిన గోపి పై తెనాలి న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసారన్నారు. వారెంట్‌పై ఉన్న గండికోట గోపి అలియాస్ పవన్ కళ్యాణ్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

బహిరంగ మద్యపానంపై కేసు

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఈపూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సిఐ డి వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమన్నారు అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. మద్యం దుకాణాలలో మద్యం ధరలను తెలుసుకునేందుకు డెకాయ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ఆయనతోపాటు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.



కొండవీడు యూపీ స్కూల్ హైస్కూల్‌గా అప్‌గ్రేడ్

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని కొండవీడు యూపీ పాఠశాల హైస్కూల్‌గా అప్‌గ్రేట్ అయింది. 2025-6 విద్యాసం వత్సరం నుండి హైస్కూల్ తరగతి బోధన ప్రారంభం కానున్నట్లు పాఠశాల హెచ్‌ఎం జి.శ్రీనివాసరావు వెల్లడించారు. అంతేకాకుండా ఇదే ప్రాంగణంలో ప్రైమరీ మోడల్ స్కూల్ నిర్వహణకు ఎంపిక చేసినట్లు చెప్పారు. సహుపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పార్టీల కతీతంగా సహకారం అందించడంతోనే వీటిని సాధించుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు.

గురజాల నియోజకవర్గ గ్రీవెన్స్‌కు 480 అర్జీలు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని మన్నెంపుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాలలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్య పరిష్కార వేదికకు 480 ఫిర్యాదులు అందాయి. పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరై మాట్లాడారు. అర్జీలకు సత్వరం పరిష్కారం లభిస్తుందని చెప్పారు. 2019-24 మధ్య భూ సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చినట్లు చెప్పారు. ఇదిలా ఉండగా అర్జీదారులకు ఫిర్యాదులు రాసిపెట్టేందుకు మండలాల వారీగా సిబ్బందిని నియమించారు. ఆయా అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. డ్వామా కాంట్రాక్ట్ సిబ్బంది అయిన చిట్టిమాల రామూర్తి గుండె సమస్యతో హఠాన్మరణం చెందగా డ్వామా సిబ్బంది అంతా కలిసి సమకూర్చిన రూ.లక్ష చెక్కును మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే, కలెక్టర్ ద్వారా అందించారు. పీసెట్‌లో మంచి మార్కులు సాధించిన కె.హర్షిణి, టి.స్నేహలతారెడ్డి, మౌనికను సత్కరించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, ఐఎఫ్ఎస్ కృష్ణప్రియ, డిఆర్‌ఒ మురళీ, కృష్ణానది కుడి కాలువ ఛైర్మన్ పి.కాంతారావు, ఆర్డీవో మురళీ, మున్సిపల్ ఛైర్మన్ చినసుబ్బారావు పాల్గొన్నారు.



ఎనిమిదేళ్లుగా అవమానంతో : తిరుమలశెట్టి శ్రీను,వీరాపురం

ఎనిమిదేళ్ల క్రితం నా భార్యకు అదే గ్రామనికి చెందిన వ్యక్తి సోషల్ మీడియా ద్వారా అసభ్యకరమైన పోస్టులు పెట్టగా పిడుగురాళ్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేయించాం. తర్వాత పోలీసులు కేసు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి చేశారు. ఆపని నేను చేయలేదని నాపై తప్పుడు కేసు పెడతానని బెదిరించి నా భార్యపిల్లల ముందే కొట్టి అవమానించారు. రౌడీషీట్ పెడతానని పదిరోజుల పాటు నన్ను ఉదయం7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పోలీస్‌స్టేషన్ బాత్రూమ్‌ల వద్ద కూర్చోబెట్టారు.

వారు తప్పు చేసి మమ్మల్ని కోర్టుకెళ్లాలంటున్నారు : షేక్ మున్నీసా, ప్రభుత్వ ఉపాధ్యాయిని

పట్టణంలో 2013లో షేక్ సుభాని అనే వ్యక్తి వద్ద 4 సెంట్లు కొన్నాం. అయితే ఇప్పుడు 2 సెంట్లు మాత్రమే ఉందని మండల సర్వేయేర్ అంటున్నారు. మిగతా స్థలాన్ని పక్కనున్న వారికి అక్రమంగా నమోదు చేశారు. ఇదేంటని పలుమార్లు మొత్తుకున్నా దురుసుగా మాట్లాడుతున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేస్తే పొంతనలేని సమాచారం ఇచ్చారు. కూతురు పెళ్లి కోసంమని కొన్న స్థలాన్ని నాకు ఇప్పించండి.

ఇంటి స్థలం ఇప్పించండి : బాహటం అంకమ్మ రాజు

ఇంటి స్థలం కోసం మూడేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాను. జీవనం భారంగా ఉంది. కుటంబ పోషణ కోసం ట్యూషన్ చెప్పుకుంటున్నాను. వికలాంగుడును కావడంతో మరో పనికి వెళ్లలేక పోతున్నాను. అధికారులు స్పందించిఇల్లు నిర్మించుకునేందుకు స్థలం ఇవ్వాలి.

శ్మశాననికి దారి చూపండి : తమ్మిరాల ఇందిర, కరాలపాడు

శ్మశానానికి వెళ్లేందుకు దారి లేక 15 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం. దానికి కొందరు ఆక్రమించి పొలాల్లో కలిపేసుకున్నారు. ఎవరైనా చనిపోతే వారిని ఖననం చేసేందకు వెళ్లాలాంటే పొలంలో నుండి వెళ్లాల్సి వస్తోంది. పంటలున్నప్పుడు మరీ కష్టమవుతోంది.

రెడేళ్లుగా పింఛను రావడం లేదు : లింగయ్య, జూలకల్లు

రెండేళ్లుగా పింఛను రావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మెరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. 72 ఏళ్ల తాను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేకపోతున్నా.



చిలకలూరిపేటలో కార్మికులతో మాట్లాడుతున్న పి.వెంకటేశ్వర్లు

20న సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వామ్యం కావాలి : సిఐటియు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పిలుపునిచ్చింది. స్థానిక కళామందిర్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు, పెయింట్ కార్మికులకు గురువారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1214 మెమోను వెంటనే రద్దుచేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సొంత ఇంటి నిర్మాణానికి రుణాలు, పిల్లల చదువులకు స్కాలర్‌షిప్‌లను సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిములను పరిష్కరించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, గత ప్రభుత్వం దారి మళ్లించదిన నిధులను తిరిగి జమ చేయాలని కోరారు. ఇప్పటికే పెరిగిన నిత్యావసరాల ధరలతో అన్ని రంగాల కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ధరలను అదుపు చేయడంతోపాటు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. కార్మికుల హక్కులను కాలరాసేల కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను సత్వరం రద్దు చేయాలని, పాత చట్టాలను పునరుద్ధరించాలని కోరారు. ఈ అంశాలపై జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు భాగస్వామ్యం కావాలని, సమ్మెలో భాగంగా ఎన్‌ఆర్‌టి సెంటర్ నుండి కళామందిర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ ఉంటుందని చెప్పారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సూరిబాబు, ఇతర కార్మికులు

సమ్మె కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - అమరావతి

సమ్మె జయప్రదం కోసం మండల కేంద్రమైన అమరావతిలో పంచాయతీ కార్మికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు చేపడుతున్నాయని, బ్రిటిష్ కాలంలోనే కార్మికులు పోరాటాలు చేసి 25 కార్మిక చట్టాలు సాధించుకుంటే వాటిని రద్దు చేశారని మండిపడ్డారు. కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తోందని, కార్మికులను బానిసలుగా మార్చబూనుకుందని విమర్శించారు. ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీల్లో ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు భారీగా శ్రమ దోపిడీకి గురవుతున్నారని, వీటిపై ప్రశ్నించాలన్నా యూనియన్ ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం లేకుండా ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. గతంలో అంగన్వాడీలు 42 రోజులపాటు సమ్మె చేసిన సందర్భంగా తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామన్న చంద్రబాబు ఇప్పుడు పట్టించుకోవడం లేదని అన్నారు. స్కీమ్ వర్కర్లను ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయన్నారు. వారికి వేతనాలు సరిగా ఇవ్వడం లేదని, సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ అంశాలపై చేసే సమ్మెలో భాగంగా 20న ఉదయం 9 గంటలకు స్థానిక సత్తెనపల్లి క్రాస్‌రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఐదారు నెలల్లో లబ్ధిదార్లకు టిడ్కో ఇళ్లు : జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో టిడ్కో ఇళ్లను ఐదారు నెలల్లో పూర్తిచేసి లబ్ధిదార్లకు అందిస్తామని, అన్ని వసతులతో కూడిని కొత్త ఇంటి తాళాలను పేదలకు ఇస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నిర్మాణంలో ఉన్న టిడ్కో ఇళ్లను గురువారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ 720 ఇళ్లు ఇప్పటికే 90శాతం పూర్తయినట్లు తెలిపారు. 300 చదరపు అడుగుల విస్తీర్ణంలో 864 ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తామన్నారు. 300 చదరపు అడుగుల ఇంటిపై రూ.6.5 లక్షలు, 430 చదరపు అడుగుల ఇంటికి రూ.8.55 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఇళ్లు లేని వారికి పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చి ఎన్టీఆర్ కాలనీల నిర్మాణం



ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు

చేపట్టబోతున్నామని తెలిపారు. గృహ నిర్మాణంలో ఎస్టీలకు రూ.75 వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50వేలు అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిడిసిసిబి ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుకు దరఖాస్తులో అవస్థలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట


కొత్త రేషన్ కార్డులు, సభ్యుల చేర్పు, తొలగింపు, అడ్రస్ మార్పు తదితరాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 6న అన్ని సచివాలయాల్లో ప్రక్రియ ప్రారంభమైంది. నెలాఖరువరకూ ఈ అవకాశం కల్పించారు. దీంతో వచ్చిన దరఖాస్తులను వచ్చినట్లు సచివాలయ సిబ్బంది ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. అయితే గణపవరం, పసుమర్రు గ్రామ సచివాలయాల్లో ఇప్పటికీ సర్వర్ కారణంగా వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదు. దీంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. సమయం మించిపోతే మళ్లీ తాము దరఖాస్తు చేసుకునే వీలు పోతే నష్టపోతామని భయపడుతున్నారు. సమస్యను ఉన్నతాధికారులకు తీసుకెళ్లామని గణపవరం పంచాయతీ కార్యదర్శి మారుతిబాబు, పసుమర్రు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ రాంబాబు చెబుతున్నారు.

అలసిన వారికి నీడై.. నిరీక్షించే వారికి అడ్రస్సై

మాచర్లలో దశాబ్దాలుగా బహుళప్రయోజనాలిస్తున్న జంట వృక్షాలు

ప్రజాశక్తి - మాచర్ల

సాంబశివరావు : రమేష్ ఎక్కడ ఉన్నావు... రమేష్: కాఫీ తాగడానికి చెట్టు కింద ఉన్నా... సతీష్: పాపారావు ఎక్కడ ఉన్నావు... పాపారావు : గుంటూరు వెళ్దామని చెట్టు కింద ఉన్నా... చెన్నకేశవరావు : ప్రసాద్ ఎక్కడున్నావు... ప్రసాద్ : టిఫిన్ చేయడానికి చెట్టు కింద ఉన్నా... చంద్రారెడ్డి : ఆది ఎక్కడ ఉన్నావు... ఆది : ఆటో కోసం చెట్టు కింద ఉన్నా.....ఇలా ఎంతో మందికి సేవలు అందిస్తున్న ఆ చెట్లు మాచర్ల పట్టణం, బస్టాండ్ సెంటర్ దగ్గరలో ప్రధాన రహదారికి పక్కనే ఉన్నాయి. చెట్టే చిరునామా అయి దశాబ్దాలుగా సేవలందిస్తోంది. ఒక వేప చెట్టు, మరొక మర్రి చెట్టు ప్రక్కపక్కనే ఉన్నాయి. వేసవి ఎండలకు సేద తీరేవారికి గొడుగై నీడగా, చిరు వ్యాపారులకు అసరాగా, ఆటో స్టాండ్‌గా, బస్టాప్‌గా అనేక పక్షులకు ఆవాసంగా ఈ చెట్లు అందిస్తున్న సేవలు అద్భుతమనే చెప్పవచ్చు. ప్రతిరోజూ వేల మంది ఆ చెట్ల దగ్గరికి వచ్చి పోతుంటారు. అక్కడే బస్టాప్, ఆటో స్టాండ్ ఉండటంతో పొరుగు ఊర్లకు వెళ్లే ప్రయాణికులు ఆ చెట్ల వద్దకు చేరుకుని వాహనాల కోసం వందల సంఖ్యలో ఎదురుచూస్తుంటారు. అక్కడున్న టీ స్టాల్స్ వద్దకు ఉదయాన్నే టీ, కాఫీ తాగడానికి ప్రజల రాకతో జన రద్దీ ప్రారంభం ఆవుతుంది. రాత్రి పూట సదరు చెట్లపై



ఆవాసం కోసం చేరే పక్షుల సంఖ్య కూడా ఎక్కువే. ఉదయాన్నే అవి వెళుతూ చేసే శబ్దాలతో చెట్ల కింద సందడి ప్రారంభం ఆవుతుంది. తెల్లవారుజామున మొదటి బస్సుల కోసం వచ్చే ప్రయాణికులు, టీ స్టాల్స్ వద్ద టీ, కాఫీలు సేవించేందుకు వచ్చే కాఫీ ప్రియులతో ఈ ప్రాంతంలో సందడే సందడిగా ఉంటుంది. అప్పటి నుండి రాత్రి 11 గంటల వరకు ఆ చెట్ల కింద జన సందడి కనిపిస్తూనే ఉంటుంది. టీ తాగుతూ రాజకీయాలు చర్చించే వారు, అల్పహరాలు తినేందుకు వచ్చే వారు, కేరాఫ్ అడ్రస్‌గా కలుసుకునేందుకు వచ్చే స్నేహితులతో, రాకపోకలు సాగించే ప్రయాణికులతో చెట్ల క్రింద నిత్యం ఎంతో రద్దీ కనపడుతుంది.



నరసరావుపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం


అధ్యక్షునిగా గన్నె వెంకట సుబ్బారావు ఎన్నిక

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట బార్ అసోసియేషన్ 2025-26 ఏడాదికి సంబంధించి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ సమయం ముగిసేసరికి అధ్యక్షునిగా ప్రముఖ న్యాయవాది గన్నె వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా నున్న వెంకట నాగరాజు, కార్యదర్శిగా శ్రీరామినేని ప్రసాదు జాయింట్ సెక్రటరీగా గుండా రాజేష్ కుమార్, కోశాధికారిగా సునీల్‌సింగ్ ఒక్కో పదవికి ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేశారు. ఏ పదవికీ ఒకటికి మించి నామినేషన్లు రాకపోవడంతో ఏకగ్రీవమయ్యారు. ఎన్నికలను మోరా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎం.శ్రీనివాసరావు, జివి.సుబ్రహ్మణ్యం, కె.విజయ్‌కుమార్ ధ్రువపత్రాలు అందించారు. నూతన కార్యవర్గానికి న్యాయవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక,కర్షక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి


పెదనందపాడు రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు


పేరేచర్లలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఈమని అప్పారావు


కొలకలూరులో రైతులతోమాట్లాడుతున్న ములకా శివసాంబిరెడ్డి


తెనాలిలో మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతున్న కె. బాబు ప్రసాద్


తాడేపల్లిలో మోటారు కార్మికులతో మాట్లాడుతున్న వేముల దుర్గారావు


కృష్ణనగర్ మచ్చర్ పాయింట్ వద్ద కార్మికులతో కరపత్రం ఆవిష్కరిస్తున్న పల్లె కృష్ణ


మంగళగిరిలో సమ్మె బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - పెదనందిపాడు : దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఈనెల 20 న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు పిలుపునిచ్చారు. గురువారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిఐటియు మండల నాయకుల అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడుతు కార్మిక వర్గం దీర్ఘకాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని ఈ కార్మిక కోడ్ల వల్ల కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలు రద్దయి, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు లాభం చేకూరుతుందని వెంటనే కార్మిక కోడ్లను రద్దు చేయాలని కోరారు. దేశంలో కోట్లాది కోట్లాదిమంది అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత లేదని, అసంఘటితరం కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని కోరారు. రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవని, దేశవ్యాప్తంగా రైతాంగం ఉద్యమించి రైతు వ్యతిరేక చట్టాలను నిలువరించిందని ,కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, దీని కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మికులు వలసలు వెళ్లకుండా 200 ఉపాధి పని దినాలు, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా సమ్మెను జయప్రదం చేయాలని, జిల్లాలో మిర్చి ,పొగాకు, వరి, సెనగ పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, నల్ల బర్లి పొగాకును ప్రభుత్వమే మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని, గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని, నల్లమడ ఆధునీకరణకు సంబంధించి నిధులు మంజూరు చేయాలని, పంట కాలవలు పూడిక తీయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో రైతు సంఘం మండల అధ్యక్షులు ముద్దన వెంకటేశ్వర్లు ,పెన్షనర్స్ సంఘం మండల అధ్యక్షులు జంపని రామారావు, సిఐటియు మండల నాయకురాలు ఫణిదపు భువనేశ్వరి, ఆవాజ్ మండల నాయకులు పటాన్ సలీం, మధ్యాహ్న భోజనం జిల్లా అధ్యక్షురాలు మర్రి లక్ష్మి ,శాఖమూరి వెంకటేశ్వర్లు, కొరివి విజయలక్ష్మి, మధ్యాహ్న భోజనం నాయకులు శాఖమూరి వెంకటేశ్వర్లు, కొరివి విజయలక్ష్మి, కె.శివ లీల, అరుణ, ధనలక్ష్మి, సుజాత ,అనూష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు : ఉపాధి హామీ కార్మికులకు రెండు పూటలా మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం మేడికొండూరు మండలంలోని పేరేచర్ల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి కార్మికులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులు నాయకుల దష్టికి అనేక సమస్యలను ఏకరువు పెట్టారు. ఉపాధి హామీ పనిలో రెండు పూటలా మస్టర్ వేయటం వల్ల ఎండలో 12 గంటల వరకు ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తుందని ,సర్వర్లు పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వం ఇచ్చే టెంట్లు కూడా లేకపోవడం, చెట్లు లేకపోవడం తో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగిలి అనారోగ్యంకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు . గత మార్చి ,ఏప్రిల్ నెలలో చేసిన పనికి ఇంతవరకు డబ్బులు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ఉపాధి కార్మికులు డబ్బులు పడకపోవడం వల్ల పనికిరావడం ఆగిపోయారని తెలిపారు .ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటామని మాటలు చెబుతూ ఆచరణలో పేదలను మోసం చేస్తున్నారని అన్నారు. అలాగే మే 20వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ సార్వత్రిక సమ్మె జరుగుతుందని ఈసారి సమ్మెలో ఉపాధి హామీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ బిల్లుల కోసం ఎండిఓ ఆఫీసుల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమంలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ సిఐటియు మేడికొండూరు మండల నాయకులు భాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : వ్యవసాయ రంగాన్ని కుదేలు చేయడానికి కేంద్రప్రభుత్వం కుట్రలు పన్నుతుందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. గురువారం కొలకలూరు శ్రీకృష్ణ మందిరం వద్ద రైతులతో మాట్లాడుతూ దాన్యం, మినుము, పెసర, మిర్చి, పొగాకు, జొన్న, మొక్కజొన్న పంటలు ధరలు పడిపోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. అధికారంలోకి రాగానే డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తామని ఆర్భాటంగా మోడి చేసిన ప్రచారం అమలు చేయలేదన్నారు. కార్మిక, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు మద్దతు తెలపాలని రైతులను కోరారు. సమావేశంలో గంపల భూషయ్య, కాజా కోటేశ్వరరావు, గంపల వాసుదేవరావు, బసవశంకరరావు, రాఘవయ్య, గంపల నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : 20న సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక 9వ డివిజన్, మారీసు పేట మస్టర్ పాయింట్ల వద్ద కార్మికులతో మాట్లాడారు. బదిలీ కార్మికులు కూడా సమ్మెలో పాల్గొనాలన్నారు. సార్వత్రిక సమ్మెలో కార్మికులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి, పద్మ, దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, వై అంజి, రోహిణి, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : కాయకష్టం చేసి, దేశ సంపద పెంచుతున్న ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 20వ తేదీ కార్మిక సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం తాడేపల్లి లోని టి టి యార్డ్ మోటార్ కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కార్మిక వర్గం తలపెట్టిన ఈ సమ్మెకు దేశవ్యాప్తంగా రైతు, వ్యవసాయ కార్మికులు కూడా సంఘీభావంగా సమ్మెలో పాల్గొంటారని చెప్పారు. ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు తాడేపల్లిలోని సాయిబాబా గుడి సెంటర్ నుండి కార్మిక ప్రదర్శన ఉంటుందని తెలియజేశారు. ఈ ప్రదర్శనలో కార్మికులు కర్షకులుతో పాటు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కే బాబురావు, వెంకటయ్య, ముఠామేస్త్రి లు కే శ్రీనివాస్ రావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

మున్సిపల్ కార్మికుల కు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తాడేపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం కృష్ణ నగర్ లోని మచ్చర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికుల ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐ టి యు ముద్రించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శశికళ, మరియమ్మ, రాంబాబు, కొండయ్య, రమణ, బుజ్జి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ రద్దు, కోరికల పరిష్కారం కోసం కార్మిక, ఉద్యోగ, సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఈనెల 20వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం, ఉద్యోగులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో సిఐటియు పట్టణ కమిటీ విస్తృత సమావేశం సిఐటియు పట్టణ అధ్యక్షులు వై కమలాకర్ అధ్యక్షతన జ రిగింది. సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య మాట్లాడుతూ సమ్మెలో మంగళగిరి ప్రాంతంలో అన్ని వర్గాల కార్మికులు, కర్షకులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సిఐటియు నాయకులు వివి జవహర్లాల్ మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఈనెల 17వ తేదీన అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళగిరి పట్టణంలో నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. సందర్భంగా సమ్మె బుక్ లెట్‌ను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు ఎం బాలాజీ, ఎం వి సుబ్బారావు, కే బుజ్జి బాబు, టి వెంకటేశ్వర్లు, గోపి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వై నేతాజీ

అర్హులందరికీ ఇళ్లస్థలాలు, ఇళ్లపట్టాలు ఇవ్వాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు వెంటనే ఇవ్వాలని, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తాడేపల్లి మండల కమిటీ విస్తృత సమావేశం తాడేపల్లి మేక ఆమరారెడ్డి భవన్‌లో ఎన్ కిషోర్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో నేతాజీ మాట్లాడుతు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇస్తామని చెప్పి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న, ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. సంక్షేమ పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు, స్కీం వర్కర్లకు రేషన్ కార్డులు, వితంతు పింఛన్లు ఇవ్వాలన్నారు. పిడబ్ల్యుడి, దేవస్థానం, కొండ పోరంబోకు, ఫారెస్ట్ భూములలో ఇల్లు వేసుకున్న పేదలు ఏళ్ల తరబడి ఇళ్ల పట్టాలు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇళ్ల పట్టాలను మంజూరు చేసి, వెంటనే ప్రభుత్వం సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగ వెంకటేశ్వరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ, కాజా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



సమ్మెను జయప్రదం చేయాలని ప్రచారం

ప్రజాశక్తి - తాడికొండ

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్ రావు అన్నారు. గురువారం తాడికొండలోని సినిమా హాల్ వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే విధానాలను రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు వంత పాడుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలు తిప్పికొట్టేందుకు ఈ 20వ తేదీ దేశవ్యాప్త సమ్మెలో పంచాయతీ కార్మికులు గ్రీన్ అంబాసిడర్లు రైతులు కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. అనంతరం తాడికొండలో సమ్మె ప్రచార కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి చింతల భాస్కరరావు, పంచాయతీ వర్కర్స్ కార్మిక నాయకుడు నూతక్కి వీరయ్య జాన్ సైదా పాల్గొన్నారు.



ప్రజాశక్తి దుగ్గిరాల

ఈనెల 20 తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జెట్టి బాలరాజు కోరారు. స్థానిక సెంట్రల్ వేర్‌హౌస్ ముఠా కార్మికులతో గురువారం సమావేశమయ్యారు .కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఈ సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మండల కార్యదర్శి జి శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాపాడుకునేందుకు ప్రభుత్వంపై సమ్మె ద్వారా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో శ్యామ్ జి కిరణ్ ఏం చిన్న బి మరియా దాసు వి సాంబయ్య కే ఎలమంద ఎం రాజు ఎం ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



కార్డెన్ సెర్చ్‌లో స్వాధీనం చేసుకున్న బైకులు

లగడపాడులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని లగడపాడు గ్రామంలో సత్తెనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు ఆధ్వర్యంలో గురువారం భారీ కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని 46 బైకులు, తొమ్మిది సంచుల పెద్ద పెద్ద గులక రాళ్లు, ఆరు కత్తులు, మూడు గొడ్డలు, రెండు గడ్డపారలు, తనిఖీల్లో దొరక పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలని, పోలీసు వారికి సహకరించాలని, డ్రగ్స్ రహిత గ్రామంగా లగడపాడు ఉండాలని అన్నారు, కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే 100కు గాని దగ్గర్లో ఉన్న స్టేషన్ గాని ఫోన్ కాల్ డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల సిఐలు, అచ్చంపేట సీఐ పోలూరి శ్రీనివాసరావు, అమరావతి సిఐ అచ్చయ్య, క్రోసూరు సిఐ సురేష్, పెదకూరపాడు ఎస్సై గిరిబాబు, అమరావతి ఎస్ఐ రాజశేఖర్, అచ్చంపేట ఎస్ఐ వెంకటేశ్వరరావు, కోసూరు ఎస్సై రవి బాబు, ముప్పాళ్ళ ఎస్ఐ సోమేశ్వరరావు, బెల్లంకొండ ఎస్సై ప్రవీణ్, ఇంకా కొంతమంది ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వివిరాలు వెల్లడిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

19 గ్రామాల్లో విద్యుత్ శాఖ దాడులు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మండలంలోని 19 గ్రామాల్లో విద్యుత్ శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. సిఆర్‌డిఎ సర్కిల్, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి.సుబ్రహ్మణ్యం ఈ దాడులకు నేతృత్వం వహించారు. దాడుల్లో గుంటూరు టౌన్2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వై.ఏండుకొండలు, డిపిఈ & విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఏడుకొండలు మాట్లాడుతూ 19 గ్రామాల్లో 44 బ్యాచ్ లుగా విద్యుత్ దాడులు నిర్వహించామని తెలిపరాఉ. అనధికారికంగా అధికలోడు విద్యుత్ వినియోగిస్తున్న 150 సర్వీసులకు రూ.6 లక్షల రూపాయలను, అనధికారికంగా విద్యుత్ వినియోగిస్తున్న 4 సర్వీస్ లకు రూ. 1,20,000 మరియు విద్యుత్ కనెక్షన్ బిల్లింగ్‌లలో తేడా గమనిం చిన 1 సర్వీస్‌కు రూ.30,0000 పరాధ రుసుము కింద జరిమానా విధించినట్లు తెలిపారు. దాడులలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్స్ ఏ.గురునాధ రావు, ఎన్. మల్లికార్జునప్రసాద్, కె. రవి కుమార్, 11 మంది అసిస్టెంట్ ఇంజనీర్స్, విద్యుత్ సిబ్బంది,చిలకలూరిపేట డిప్యూటి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్. అశోక్ కుమార్, చిలకలూరిపేట రూరల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.సురేష్ పాల్గొన్నారు.

కలిసికట్టుగా కీస్తు ఆలయాన్ని నిలబెట్టారు..!

ప్రజాశక్తి - వెల్దుర్తి



క్రీస్తు ఆలయాన్ని నిలబెట్టేందుకు అన్ని వర్గాలవారు కలిసిక ట్టుగా కృషి చేయడం అభినంద నీయమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండలం, మండాది ఎస్సీ కాలనీలో ఆంధ్రా ఇవాంజికల్ లూథరన్ నూతన క్రీస్తు మందిరం, కమిటీ హాల్ ను ఎమ్మెల్యే జూలకంటి ప్రారంభించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుర్రి శివారెడ్డి, వెల్దుర్తి ఎస్సై షేక్ సమంధర్ వలి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తగ్గని విద్యుత్ ఛార్జీలు...


సంవత్సరం నుంచి భారమౌతున్న అదనపు ఛార్జీలు...

ఇంకెన్నాళ్లు ఈ భారమంటున్న వినియోగ దారులు

మినహాయింపు ఇవ్వాలి : సామాన్య ప్రజలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వేసవి కాలం రావడంతో విద్యుత్ వాడకం అధికమైంది. విద్యుత్ చార్జీలు పెంచితే ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని అనేక రకాల పేర్లతో కనపడ కుండా షుమారుగా 65, 70 శాతం అదనపు చార్జీలను విధించింది. ఒకపక్క ఎండలు, ఉక్క పోతాలు.. ఫ్యాన్లు, కూ లర్లు లేకపోతే ఉండలేని పరిస్థితులు చెట్లు లేక పోవటంతో ప్రజలు, చిరు వ్యాపారులు సైతం ఉదయం 9.00 గంటటకల్లా ఇళ్లకు చేరి సాయంత్రం 6 గంటలకు బైట కొస్తున్నారు. సంవత్సరం నుంచి విద్యుత్ ఛార్జీలు మోతాతో ఇదే తంతు, ఇంకెన్నాళ్లు ఈభారం అంటూ వినియోగదారులు వాపోతున్నారు. సామాన్య ప్రజలకు అదనపు ఛార్జీలు మినహాయింపు ఇవ్వాలని ప్రజా సంఘాలు అనేక మార్లు డిమాం డ్ చేసిన ఫలితం లేక పోయింది. విద్యుత్ ఛార్జీల భారాలు, ఎన్టిపిసిఎ ఛార్జీలను మొయ్య లేక జనం బెంబే లెత్తుతున్నారు. కరెంట్ ఛార్జీలు పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందని పెంచే అంచనాల చార్జీల కన్నా ఈ అదనపు సుంకల పేరుతో 65, 70 శాతం పైగా అదనపు ఛార్జీల మోత మోగిస్తున్నారు. వాడుకున్న విద్యుత్‌కు వస్తున్న బిల్లులకు ఏ మాత్రం సంబంధం లేకుండా బిల్లులు రావటంతో ప్రజలు లబోదిబో మం టున్నారు. కరెంటు బిల్లు 3.80గా వస్తే దానికి ఫిక్స్‌డ్ ఛార్జీలు రూ.10, కస్టమర్ ఛార్జీలు రూ.25, ఎలక్ట్రిసిటీ డ్యూటీ 12 పైసలు ట్రోప్ చార్జీలు 47 92 పైసలు (6,9.2022) రూ. 82. 96 పైసలు ఎప్పిపిసిఎ(6/ 23) రూ. 109.47 పైసలు ఎఫ్‌టిపిపిఎ చార్జీలు (3/25) రూ.0.80 పైసలు అదన పు ఛార్జీలు రూ.39 ఇలా ఛార్జీల భారం మొత్తం రూ.280 రూ.బిల్లు వస్తున్న పరిస్థితి నెలకొంది. వాడకం లేదు. యూని ట్లకు బిల్లు రూ.3.80 పైసలుగా బిల్లు వస్తే అద నపు చార్జీ లు రూ.276.20 అదనంగా వేసి జనం నెత్తిన రుద్దిన దుస్థితి కొనసాగుతోంది. పట్టణంలో షుమారుగా లక్షకు పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మూడొం తుల విద్యుత్ కనెక్షన్లు సామాన్య ప్రజా నీకానికి సం బంధించినవే. ఈ ఏప్రి ల్,మే బిల్లులు మరింత షాక్ కొడుతున్న పరిస్థితి నెలకొంది. డిసెబర్ నెలలో ఎఫ్పిపిసిఎ (ప్యూయల్ అండ్ పవర్ పర్సస్ కాస్ట్ అడ్జస్టెమ్మెం ట్) ఛార్జీలు రెండు ఉండగా, జనవరి, ఫిబ్రవరిలో ఎపిప్పిసిఏల భా రాలు మరింత పెంచారు.. విద్యుత్ బిల్లులో సగానికిపైగా అదనపు ఛార్జీల భారమే ఉంటుంది. గత పాలనలో ఏడుసార్లు అదనపు ఛార్జీల భారం వడ్డించగా, కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పి 11నెలలో 6 సార్లు అదనపు ఛార్జీల భారం మోపింది. కూటమి సర్కార్ ఇంకా ఎన్ని మాసాలు ఇలా అదనపు ఛార్జీలు వేస్తారోననే అయోమయంలో ప్రజలన్నారు. ప్రస్తుతం ఎండ పెరగడంతో విద్యుత్ వాడకం మరింత ఎక్కువ పెరిగింది. మేలో కరెంట్ అదనపు ఛార్జీలతో ఎం త కరెంట్ బిల్లు వస్తుందోనే మీమాం సలో ప్రజలున్నారు. విద్యుత్ చార్జీలు పెంచి కుండానే ఎప్.పి.ఈ. సి. ఏ ట్రూ అప్సర్డు బాట్లుఎఫ్.పి. పి.సి. ఏ,ట్రూ



MIN/ENERGY CHRGS	3.80
TOD Charges	0.00
FIXED CHARGES	10.00
CUSTOMER CHARGES	25.00
ELECTRICITY DUTY	0.12
INTEREST ON ED	0.00
SURCHARGE	0.00
GRID CHARGES	0.00
SHORT FALL/PMSG	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (34/36)	47.92
FPPCA Charges (06.09/22)	82.98
FPPCA Charges (06/23)	109.47
FPPCA Charges (03/25)	0.80
Loss/Gain (+ / -)	-0.09
GOVT SUBSIDY	0.00
BILL AMT	280.00
ARREARS	-7.00
TOTAL DUE	273.00

అప్ విద్యుత్ ఛార్జీల బిల్లు కన్నా 65,70% పైగా వేస్తున్నా రు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రాకుండా విద్యుత్ శాఖ, ప్రభుత్వం వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల అధికం బిల్లువస్తుందని దుకాణ దారు లంటున్నారు. పాత మీటర్లు ఉన్నప్పుడు బిల్లు తక్కువ వచ్చేదని స్మార్ట్ మీటర్లు బిగించిన తర్వాత స్పీడ్ పెరిగి అధిక యూనిట్లు రావడంతో బిల్లు కూడా ఎక్కువగా వస్తుందం టున్నారు. దీనికి తోడు అదనపు చార్జీలు మరింత భారంగా మారాయి అంటున్నారు.

ఆరునెలలుగా అదనపు ఛార్జీలతో బిల్లు వస్తోంది..

ఆరు నెలల నుంచి అదనపు ఛార్జీలతో బిల్లు వస్తోందని చిరుద్యోగి మహేష్ చెప్పారు. ఇదే పరిస్థితి ఇంకెన్నాళ్లు ఉంటుందో ఇప్పటికైనా ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకుని తక్కువ వినియోగం ఉన్న వారికి అదనపు ఛార్జీల భారాన్ని మినహాయించి విద్యుత్ భారాన్ని తగ్గించాలంటున్నారు...

- మహేష్, చిరుద్యోగి

వాడకం తగ్గినా ఎక్కువ బిల్లు వస్తోంది...

గణేష్‌చిరు ఉద్యోగి...విద్యుత్ వాడకాని కన్న బిల్లు ఎక్కువ స్తోందన్నారు.విద్యుత్ వాడకం తక్కువైనా కూడా కరెంటు బిల్లు మాత్రం అధికంగా వస్తుం ది. మీటర్ తిరిగితే వచ్చే బిల్లు కన్నా అదనంగా ఛార్జీలు వేయడం వల్ల బిల్లు రెట్టింపు అవుతుందన్నారు. ఇప్పటికై నా ప్రభుత్వం ఆలోచించి పేదలకు బిల్లు భారాన్ని తగ్గించాలి.. ఛార్జీల మోత తగ్గించాలి... కూలీ పనికి పోయి ఇంటి అద్దెలుకట్టలేని పరిస్థితి.అదనపు విద్యుత్ ఛార్జీలు భారమవుతోంది. అదనపు చార్జీల భారం మోపడం సమంజసం కదాంటున్నారు.

- గణేష్, చిరుద్యోగి

19న మాచర్లలో మినీ మహానాడు



ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఈ నెల 19న మాచర్ల టౌన్‌లోని మానుకోండ కళ్యాణమండపంలో మినీ మహానాడును నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ పార్టీ ఆధ్వర్యంలో మిని మహానాడును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపం నందు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగే మినీ మహానాడుకు తనతో పాటు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకఅష్ణదేవరాయలు, ఇతర ముఖ్య నేతలు ముఖ్య అతిధులుగా పాల్గంటారని వెల్లడించారు. స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు జయంతిని స్మరించుకుంటూ తెలుగుదేశం పార్టీ ఏటా నిర్వహించే మహానాడుకు మద్దతుగా నియోజకవర్గాల్లో మినీ మహానాడు నిర్వహించడం అనవాయితీ అని ఆయన వివరించారు. నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులందరు పెద్దఎత్తున తరలివచ్చి మినీ మహానాడును జయప్రదం చేయాలని ఆయన కోరారు.

బిజెపి మంత్రి విజయ్‌షా బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

భారత ప్రభుత్వం చేపట్టిన సింధూరం కార్యక్రమంలో కీలక బాధ్యత నిర్వర్తించిన కల్నల్ సోఫియా ఖురేషిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపికి చెందిన మధ్యప్రదేశ్ మంత్రి కున్వర్ విజయ్‌షా మీద కఠిన చర్యలు తీ సుకోవాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాధాకృష్ణ గురువారం నాడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారత సైన్యం ఐక్యంగా సాధించిన విజయమే ఆపరేషన్ సింధూర్ అన్నారు. బిజెపికి సంబంధిం చిన సోషల్ మీడియా కార్యకర్తలతో పాటు సాక్షాత్ ఒక రాష్ట్ర మంత్రి తన వ్యాఖ్యల ద్వారా మత వివక్ష, మహిళా వివక్ష కు పాల్పడడం అత్యంత దురదృష్ట కరమన్నారు. ఆపరేషన్ సింధూరం ద్వారా సాధించిన విజయాన్ని బి.జె.పి. నాయకుల విద్వేషా పూరిత వ్యాఖ్యల ద్వారా నీరు కారి పోయేలా చేశారన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి మీద అను చిత వ్యాఖ్యలు చేసిన కున్వర్ విజయ్ షా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్ వేణుబాబు

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వారి అధ్వర్యంలో చిన్న కాన్వెంట్ ప్రక్కన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ వేణుబాబు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయం అని, ప్రజలను వేసవి ఎండ నుండి కాపాడేందుకు వారి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ప్రజలు కూడాఎండ సమయంలో అనవసరంగా బయట తిరగవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రావాల్సి వస్తే తగిన



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ వేణుబాబు

జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, యాజమాన్యం రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్ర, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వ వైఖరి మారాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉపాధ్యాయుల బదిలీలపై ప్రభుత్వ వైఖరి మారాలని ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎస్టఇయు కార్యాలయంలో గురువారం సమావేశ ఏర్పాటు చేశారు. సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు పదో న్నతులపై ఉపాధ్యాయ సంఘాలు కోరిన అంశాలను పరిగణలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య ఎస్ టియు పట్టణ అధ్య క్షులు మేకల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వి.జయప్రకాష్, నాదెండ్ల మండల అధ్యక్షుడు మక్బూల్ బాషా, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, యడ్లపాడు మండల అధ్య క్షుడు జి కోటేశ్వరరావు, ప్రధాన కార్య దర్శి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా జొన్నలగడ్డ

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్



లోక్ జనశక్తి పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన యువ న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ నియమితులయ్యారు. గురువారం స్థానిక త్యాగరాజు మందిరంలో నిర్వహించిన సమావేశంలో లోక్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ ఈ మేరకు విజయ్ కుమార్ను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలతో పాటు అగ్రకులాల్లో ఉన్న పేదలందరిని కలుపుకొని బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రస్తుత కేంద్ర మంత్రి అయిన చిరాగ్ పాశ్వాన్ కృషి చేస్తున్నానన్నారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేతోనే భూ వివాదాలు పరిష్కారం : కేంద్రమంత్రి పెమ్మసాని



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

భూ వివాదాలు ఏళ్ల తరబడి కోర్టుల్లో పెండింగ్ లో ఉంటున్నాయని వీటి పరిష్కారం కోసం సర్వే-రీసర్వే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. గురువారం గుంటూరులోని ఐటీసీ వెల్కమ్ హోటల్ లో కేంద్ర గ్రామీణాభివద్ధి మంత్రిత్వ శాఖ, భూ వనరుల విభాగం ఆధ్వర్యంలో డిజిటల్ ఇండియా భూ రికార్డుల ఆధునీకరణలో భాగంగా సర్వే, రీసర్వే పై జరిగిన జాతీయ వర్కుషాపులో పెమ్మసాని మాట్లాడుతు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్ లోను భూ సమస్యల అర్జీలే ఎక్కువుగా వస్తున్నాయని, దీని వల్ల భూ యజమానులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇప్పటికే 90 శాతం భూ రికార్డుల డిజిటలైజేషన్ పూర్తి అయ్యిందన్నారు. వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న భూముల సర్వే జాగ్రత్తగా చేయాలన్నారు. సిబ్బంది కొరత, నిధులు సమస్య అధిగమించటం పై దష్టి సారించామని, నిర్దేశించిన సమయానికి సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచిస్తున్నామన్నారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించు కోవాలన్నారు. రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్లు శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ భూముల రీసర్వే ద్వారా కేవలం భూమిని కొలవడం మాత్రమే కాదు – విశ్వాసాన్ని పునరుద్ధరిస్తున్నామని, చారిత్రక భూ వివాదాలను పరిష్కరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూ హక్కుల రికార్డులు పారదర్శకంగా, ఖచ్చితత్వంగా రూపొందించాలని అదేశించారన్నారు. లక్షలాది మంది రైతులు మరియు భూ యజమానుల గౌరవం మరియు జీవనోపాధికి భూమి కేంద్రీకతమై ఉందని గుర్తించి, ప్రస్తుత భూముల సర్వే వ్యవస్థలను సమీక్షించడానికి తక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో గత పాలకులు 6,688 గ్రామాలలో అస్తవ్యస్తంగారీ సర్వే చేసినట్లు గుర్తించామన్నారు. పిర్యాదుల పరిష్కారంకు తక్కువ సమయం కేటాయించటంతో పాటు, సర్వే హద్దు రాళ్లపై బొమ్మలు పెట్టుకొని నిధులు దుర్వినియోగం చేశారన్నారు. దీంతో భూ యజమానులు గతంలో జరిగిన రీ సర్వే పై పెద్ద ఎత్తున లోపాలు, పిర్యాదులు తెలిపారన్నారు. భూముల రీసర్వే పై పారదర్శకత, నమ్మకాన్ని పెంపొందించడానికి మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకుని పైలట్ రీసర్వేను ప్రారంభించామన్నారు. 626 పైలెట్ గ్రామాల్లో 13,41,513 ఎకరాల విస్తీర్ణంలోని భూములను రీ సర్వే పునఃసర్వే అత్యంత శ్రద్ధతో చేశామన్నారు. చట్టపరమైన స్పష్టతను నిర్ధారించడానికి మండల మొబైల్ మేజిస్ట్రేట్ వ్యవస్థను ప్రవేశపెట్టామన్నారు. చట్ట ప్రకారం తప్పనిసరి చేసిన చట్టబద్ధమైన వ్యవధి తర్వాత మాత్రమే సర్వే రికార్డులు ఇప్పుడు ఖరారు చేస్తున్నామని, అంతేకాకుండా, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో రీసర్వే నిపుణుల సెల్ ఏర్పాటు చేసి, సర్వే నియమాలు మరియు విధానాల గురించి ప్రజల ప్రశ్నలకు మార్గదర్శకత్వం మరియు సమాధా నాన్ని అందిస్తున్నామన్నారు. రెండవ దశలోకి 749 గ్రామాల్లో 14,15,358 ఎకరాలకు పైగా విస్తరించి ఉన్న భూముల రీసర్వే నిర్వహిస్తున్నామన్నారు. మిగిలిన 8,751 గ్రామాలను రీ సర్వే పూర్తి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ సెక్రటరీ మనోజ్ జోషి మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల రీసర్వే కార్యక్రమం ఖచ్చితమైన ప్రమాణాలతో వేగవంతంగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే ద్వారానే గ్రామాల్లో, పట్టణాల్లోని భూ రికార్డుల డిజిటలైజేషన్ లో ఇది సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. జయలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో భూముల సర్వే, రీ సర్వే కార్యక్రమంలో చాలా ముందు ఉందని, రీ సర్వే ద్వారా భూ సమస్యలు చాలా పరిష్కరించటం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సైతం రీసర్వేకు దాదాపు రూ.500 నుంచి రూ.600 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. వ్యవసాయ భూముల ఖచ్చితమైన రికార్డులు డిజిటల్ లో అందుబాటులో ఉండటం వలన రైతులకు ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ తేజ, కేంద్ర ప్రభుత్వ భూ వనరుల శాఖ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి ప్రసంగించారు. సమావేశంలో వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఉన్నతాధికారులు, నగరపాలక సంస్థ కమిషనరు పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, ఆర్డీవో శ్రీనివాసులు, రెవెన్యూ, సర్వే శాఖ రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.



కప్‌ను ఆవిష్కరించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

వీవీఐటీ అమరావతి క్రికెట్ కప్‌ను ఆవిష్కరించిన కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

ప్రజాశక్తి – గుంటూరు

గుంటూరు – జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి అక్రిడేట్ జర్నలిస్ట్ క్రికెట్ పోటీలు కప్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని గురువారం ఆవిష్కరించారు. జూన్ 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు గుంటూరులో జరగనున్నారు. టోర్నమెంట్ కు సంబంధించిన బ్రోచర్‌ను, ట్రోఫీలను కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నిత్యం పని ఒత్తిడిలో ఉండే జర్నలిస్టులకు క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేసాప్) 13వ వార్షికోత్సవం సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ సిబ్బంది

ఆశా వర్కర్స్ పోరాటానికి సంఘీభావంగా ర్యాలీ

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్

ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ చేస్తున్న పోరాటానికి మద్దతుగా పెదవడ్లపూడి ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గురువారం సంగీభావ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ పెదవడ్లపూడి మెడికల్ ఆఫీసం డాక్టర్ ఎం.రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మంగళగిరి తాలూకా అధ్యక్షులు కే శ్రీరాములు, జాయింట్ సెక్రటరీ పి.చిన్న లాజర్, టీఎల్కే రాణి, ఎ.జయరాజు, జి.వాణి, బి.రాణి, ఎస్.విజయరాణి, కె.రజిని, పి.లావణ్య, సుమనశ్రీ, పద్మ, ఎస్తేరు, సునీత, వరలక్ష్మీ, ఎన్జీవో మిత్రులు పాల్గొన్నారు.

సీపీఎం నేత తాడేపల్లి చిన్న ఆంజనేయులు మృతి తీరని లోటు



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

ప్రజాశక్తి – తాడేపల్లి : తాడేపల్లి పట్టణ సిపిఎం నాయకులు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం తాడేపల్లి గ్రామ మాజీ కార్యదర్శి తాడేపల్లి చిన్న ఆంజనేయులు (బాబు) మృతికి సిపిఎం, ఏపీ రజక వృత్తి దారుల సంఘం ఘనంగా నివాళులర్పించింది. గురువారం ఎన్టీఆర్ జిల్లా గుంటుపల్లి రామకృష్ణ నగర్ రేణుక అపార్ట్‌మెంట్స్‌లో మృతి చెందిన చిన్న ఆంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తి దారుల సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుబ్బారావు తెలిపారు. రైల్వే కార్మికుడిగా ఉద్యోగ వీధులు నిర్వహిస్తూనే సిపిఎం శాఖ సభ్యులుగా, రజక వృత్తిదారుల సంఘం గ్రామ కార్యదర్శిగా సేవలందించి పేద ప్రజల పట్ల అంకితభావం చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని వారు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, తదితరులు నివాళులర్పించారు.

పారిశ్రామిక అభివృద్ధిలో బీసీల భాగస్వామ్యం పెంచాలి



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

ప్రజాశక్తి – మంగళగిరి

పారిశ్రామిక రంగాల అభివృద్ధిలో వెనుకబడిన తరగతులకు చెందిన బీసీల భాగస్వామ్యం పెంచాలంటూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కోరారు. గురువారం మంగళగిరి నగర పరిధిలోని టిడిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు నేతృత్వంలోనే పలువురు బీసీ నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమం అభివఅద్ధి కోసం నియమించిన అన్ని కమిషన్లు రాష్ట్రంలో బీసీలు 52 శాతంగా ఉన్నారని వారు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడి ఉన్నారని ఆయన తెలియజేశారు. బీసీ పారిశ్రామికవేత్తల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎంబీసీ మూర్తి, కార్యనిర్వాహక అధ్యక్షులు జి ఉమామహేశ్వరరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కోలా అశోక్, యువజన విభాగం రాష్ట్ర నాయకుల పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ మధుమూర్తికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జీవో నెంబర్ 77ను రద్దు చేయాలి

ప్రజాశక్తి – తాడేపల్లి

పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా మండలి నందు చైర్మన్ ప్రొఫెసర్ మధు మూర్తి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె.భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 3500 కోట్లు ఫీజులు బకాయిలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శులు రాజేష్, వీరేంద్ర ప్రసాద్, నాయ కులు ధీరజ్, గణేష్,శివ, నిఖిల్, సిద్ధార్థ్ మొదలైన వారు పాల్గొన్నారు.



డ్రైనేజ్ పూడికతీత పనులు పరిశీలిస్తున్న చైర్పర్సన్

పారిశుధ్య పనులు పరిశీలించిన చైర్‌పర్సన్

ప్రజాశక్తి – తెనాలి

పట్టణంలోని 29, 30, 31వార్డులలో గురువారం మున్సిపల్ శానిటరీ విభాగం చేపట్టిన పారిశుధ్య పనులను మునిసిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. గుంటూరు రోడ్డు రావి టవర్స్ దగ్గర నుంచి మార్కెట్ యార్డ్ వరకు మురుగు కాలువలో పూడికలు తీయటం, పిచ్చి మొక్కలు తొలగింపును పరిశీలించిన ఆమె సిబ్బందికి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజలు, వ్యాపార కూడళ్ళ నిర్వాహకులు కాలువలలో వ్యర్థాలు వేయకుండా మునిసిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ .కె. జైపాల్, హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, టౌన్ ప్లానింగ్ అధికారి సాంబశివరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కొలకలూరులో పరిశుద్ధ మరియమాత మహోత్సవం

ప్రజాశక్తి –తెనాలి

రూరల్ గ్రామం కొలకలూరు ఆర్.సి.ఎం చర్చి ఆవరణలో గురువారం పరిశుద్ధ మరియమాత ఉత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై కొలకలూరు విచారణ గురువు ఫాదర్ కాకుమాను మిల్కియర్ రాజు ఆధ్వర్యంలో జిడిఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ రెవరెండ్ కిరణ్ కుమార్, ఫాదర్ ప్రసాద్ దివ్య బలి పూజ నిర్వహించారు. ఫాదర్ ప్రసాద్, ఫాదర్ జోసఫ్ రెడ్డి, ఫాదర్ సాగర్, జోసెఫ్ తంబి, ఫాదర్ రాజశేఖర్ రెడ్డి, ఫాదర్ చిన్నన్న వాక్యోపదేశం చేశారు. ఫాదర్ మిల్కియర్ రాజు పర్యవేక్షణలో సంఘ పెద్దలు, మరియ మాత దళం, యువకులు అతిథులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘస్తులు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీపీఈడి ఫలితాలు విడుదల

ప్రజాశక్తి – ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో గత జనవరి నెలలో జరిగిన బిపిఈడి మొదటి నాలుగవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివ ప్రసాద్ గురువారం తెలిపారు. రీవాల్యుయేషన్ కొరకు ఈనెల 26వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవొచ్చునని చెప్పారు.

వసతి గృహాల్లో దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి – దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని విద్యార్థుల వసతి గఅహాలలో గురువారం ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో దోమల నివారణకు మలాథయాన్ పిచికారి చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెనాలి ఇంచార్జ్ సహాయ మలేరియా అధికారి వంగలపు పున్నారెడ్డి మాట్లాడుతూ వసతి గఅహాలలో పిల్లలు దోమల ద్వారా వ్యాపించే జబ్బుల బారిన పడకుండా ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకంఠ ఉమాకాంత్ అందాల బాలచంద్రమౌళి, వి.సుబ్బారావు, జి.శ్రీనివాసరావు బుజ్జి బసవయ్య కోటేశ్వరమ్మ దేవస్థానం తదితరులు పాల్గొన్నారు.

పారంభమైన బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి – తెనాలిరూరల్

తెనాలి మండలం వైకుంఠపురంలో కొలువుతీరిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలు మొదటి రోజు స్వామివారిని పెళ్ళికుమారుణ్ణి చేసే ఘట్టాన్ని వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ముఖ్య కార్యనిర్వహణాధికారిణి ఎం.అనుపమ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఉత్సవాలను తిలకించడానికి భక్తులు పెద్దయెత్తున పాల్గున్నారు. మే 21 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయన్నారు. ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించినట్లు ఆమె తెలిపారు.

ఐటిఐ అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఐటిఐలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గుంటూరు ఐటిఐ సహాయ సంచాలకులు బిఎస్ఎస్ఎస్‌వి ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. గుంటూరులోని ఐటిఐలో ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మన్ సివిల్, మెకానిక్ మోటార్ వెహికిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉఅ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని, ఈనెల 24వ తేదీలోగా దగ్గరలోని ప్రభుత్వ ఐటిఐలో వారి ఒరిజనల్ సర్టిఫికెట్లతో వెళ్లి, సర్టిఫికెట్లు వెరిఫై చేయించుకోవాలన్నారు. వెరిఫికేషన్ చేయించుకోని దరఖాస్తుదారులు ఐటిఐ ప్రవేశాలకు అర్హులు కాదని తెలిపారు. పద తరగతి పూర్తి చేసిన వారు అర్హులని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు పదవ తరగతి మార్కుల లిస్టు, టీసీ, రిజర్వేషన్ కేటగిరీ వారు కులధృవీకరణ పత్రం, అభ్యర్థి ఆధార్‌కార్డు, తల్లి, తండ్రి ఇరువురి ఆధార్ కార్డులు, అభ్యర్థి ఫోన్ నంబర్, తల్లిదండ్రుల ఫోన్ నంబరు, అభ్యర్థి ఈమెయిల ఐడి, పాస్‌పోర్ట్‌సైజు ఫొటో ఉండాలన్నారు.దరఖాస్తునకు ఈనెల 24తో గడువు ముగుస్తుందని తెలిపారు. కావున ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం ప్రభుత్వ పనిదినాలలో 0863-2234720, 8333973929, 7386885639 నంబర్లలో సంప్రదించాలన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీ పట్ల సిఐటియు హర్షం

ప్రజాశక్తి-గుంటూరు



వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు

గత రెండేళ్లుగా గుంటూరు జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులలో 75 మందికి ప్రత్యక్ష నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించటంపై ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు గురువారం యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.రమణ, గుంటూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు కె.చిన్నవెంకాయమ్మ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద సంఖ్యలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో పనిచేస్తున్న వారిపై పనిభారం అధికంగా ఉంటుందని, లబ్దిదారులకు అందే సేవల్లోనూ ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఖాళీల భర్తీ కోసం యూనియన్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా పెద్ద ఎత్తున పోరాడినట్లు చెప్పారు. అంతిమంగా ఈఏడాది జనవరిలో నిరాహార దీక్షలు, పీడీ ఆఫీసు ముట్టడి జరిగాయని, ఆ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీ మేరకు గతంలో 7గురు హెల్పర్లకు ప్రమోషన్లు ఇచ్చా రన్నారు. అలాగే ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించి, నియామక పత్రాలు అందచేశారన్నారు. దీని ద్వారా 71 మంది నిరుద్యోగులు హెల్పర్లుగాను మరో నలుగురు వర్కర్లుగాను ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఇది యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం చేసిన పోరాట ఫలితమేనని పేర్కొన్నారు. అదే విధంగా వర్కర్ల పోస్టులకు అర్హులైన హెల్పర్లకు ఇంటర్వ్యూలు కూడా పూర్తి అయ్యాయని ఎంపికైన జాబితా జిల్లా కలెక్టర్‌కు పంపించారని, కలెక్టర్ ఆమోదం తర్వాత వారికి కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు కూడా వేసవి సెలవులు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.



ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలియజేస్తున్న సిహెచ్‌ఓలు

సిహెచ్‌ఒల వినూత్న నిరసన

ప్రజాశక్తి-గుంటూరు

వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్‌లో గత 6 సంవత్సరాలనుండి గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వారి సమస్యల పరిస్కారం కోసం చేసిన పట్టిన నిరవధిక సమ్మె గురువారంతో 18వ రోజుకు చేరుకుంది. గుంటూరు కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో సిహెచ్‌లో వినూత్నంగా నిరసన తెలిపారు. ఒంటికాలిపై నిల్చొని, రెండు చేతులూ జోడించి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా సిహెచ్‌ఓల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ పల్లపాటి లింగరాజు, ట్రెజరర్ కె.సంధ్య మాట్లాడుతూ ప్రభుత్వం సిహెచ్‌ఓల సమస్యలపై నిర్లక్ష్యం తగదన్నారు. గత నెల రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళణ చేస్తున్నా ప్రభుత్వం సరైన రీతిలో స్పందించట్లేదన్నారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలు ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కలిపించాలని, ఎన్‌ఎచ్ఎమ్ ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతన సవరణ చేయాలని కోరారు. అలాగే క్రమబద్ధీకరణ, ప్రావిడెంట్ ఫండ్ మొదలైన అంశాలపై అసోసియేషన్ నాయకులతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇన్ని రోజులుగా తీవ్రమైన ఎండలలో కూడా నిరవధిక సమ్మె చేస్తున్నా పట్టించుకోకుండా, జీతాలు వేయకుండా, ఇన్సెంటివ్‌లు వేయకుండా మమ్మల్ని తీవ్ర మనోవేదనకు గురి చేయటం తగదని జిల్లా కో ఆర్డినేటర్ దీక్షిత, జిల్లా చీఫ్ అడ్వైసర్ కొడాలి సజన అన్నారు. కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షురాలు జి.వనజ, జిల్లా నాయకులు జీవన జ్యోతి, శోభారాణి, కె.లక్ష్మి, వంశీ, రాజా గోపాలు, టి.సిరి .ఐ.జ్యోతి ప్రసంగించారు.

రాజధానిలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించండి

ఎడిసి ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీపార్ధసారథి

ప్రజాశక్తి - తుళ్లూరు



కార్మికుల సదుపాయాలపై నిర్మాణ సంస్థల ప్రతినిధుల లతో మాట్లాడుతున్న లక్ష్మీపార్ధసారథి

రాజధాని అమరావతి నిర్మాణ పనుల నిమిత్తం ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వస్తున్న కార్మికులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని అమరావతి అభివృద్ధి సంస్థ(ఎడిసి) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి లక్ష్మీపార్ధసారథి గుత్తేదారు సంస్థలకు ఆదేశాలు జారీచేశారు. కార్మికులకు గుత్తేదారు సంస్థలు కల్పిస్తున్న సదుపాయాలను ఆమె గురువారం తనిఖీ చేశారు. ముందుగా తుళ్లూరులోని ఆర్‌వి ఆర్ సంస్థ కార్మికులకు నిర్మిస్తున్న నివాస గృహాలను పరిశీలించి తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల కల్పన తదితర కనీస వసతులపై పరిశీలన జరిపారు. కార్మిక నివాస గృహాల వద్ద మొక్కలు నాటాలని సూచించారు. కార్మికులు ఏ రాష్ట్రాల నుంచి వస్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికుల భోజన వసతికి గుత్తేదార్లు కల్పిస్తున్న వసతులను గురించి ఆరా తీశారు. కార్మికుల కుటుంబ సభ్యులు వచ్చినప్పుడు వారు నివశించడానికి కూడా ప్రత్యేక వసతి కల్పించాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులకు సూచించారు. కార్మికుల పిల్లలు చదువుకునేందుకు సమీప ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ఐనవోలు, శాఖమూరులోని ఎన్ ఎన్ సి కంపెనీ, ఐనవోలులోని ఆర్‌విఆర్ సంస్థల క్యాంపు కార్యాలయాలను పరిశీలించి ప్రపంచ బ్యాంకు మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎడిసి అధికారులు టి మోజేస్‌కుమార్,డాక్టర్ కె వి గణేష్‌బాబు, ఎస్‌ఈలు శ్రీనివాసరావు, నరసింహారావు, బి శ్రీధర్,ఎస్ శ్రీధర్,టి పద్మాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

మోడీ ఏకపక్ష ధోరణి విడనాడాలి

కేంద్ర మాజీమంత్రి చింతామోహన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షులు ట్రంప్ చెప్పినట్టు వినడం సరికాదని కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ అన్నారు. గురువారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌తో యుద్ధం మొదలైంది. మధ్యలో ఆగిపోయింది. ఎందుకు మొదలుపెట్టారో? ఎందుకు ఆపేశారో ఎవరికీ తెలియదన్నారు. 1971లో ఇందిరా గాంధీ చేసినట్లు ఇప్పుడు కూడా యుద్ధం జరుగుతుందని కనీసం 1999 లో వాజ్ పేయ్ కార్గిల్ యుద్ధం జరిగినట్లు జరుగుతుందని భావించామని కానీ ఈసారి అందుకు భిన్నంగా విరమించారన్నారు. పాకిస్తాన్‌పై వ్యూహం మార్పిడి వెనుక అమెరికా జోక్యం బాగా కనిపిస్తోందన్నారు. ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మగా మారాడని తెలిపారు. ట్రంప్ కి, భారతదేశానికి రహస్య ఒప్పందం ఏమిటని ఆయన ప్రశ్నించారు. భారత ప్రభుత్వం పార్లమెంటు ఉభయ సభలను సమావేశపరచి, చర్చించి పాకిస్తాన్‌తో ఎలా వ్యవహరించాలో నిర్ణయం తీసుకుంటే బాగుండేదని తెలిపారు. భారతదేశ ఔన్నత్యానికి, సార్వభౌమాధికారానికి మచ్చ తెచ్చేలా ఎన్‌డిఏ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. ప్రతిపక్షాలును పరిగణలోకి తీసుకోవాలి. ఇందిరా గాంధీ, వాజపేయి హయాంలో ప్రతిపక్షాలను సంప్రదించేవారని కానీ మోడీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. బిజెపి పాలనలో మానవ హక్కుల ఉల్లంఘన బాగా జరుగుతోందన్నారు. బిజెపి గుండాలు ఆదివాసి పురుషుల పురుషాంగాలను, మహిళల రొమ్ములను కోస్తున్నారని చిన్న బిడ్డలను కూడా చంపుతున్నారు. సనాతన ధర్మం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఆదివాసి బిడ్డలపై బిజెపి గుండాలు చేస్తున్న అరాచకాలను రాసేదానికి మీడియా భయపడుతోందన్నారు.

నేడు జాతీయ డెంగీ దినోత్సవ ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు



బ్యానర్ ఆవిష్కరిస్తున్న డిఎంహెచ్‌ఒ కె విజయలక్ష్మి తదితరులు

జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు అన్ని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ర్యాలీ నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి అధికారుల్ని ఆదేశించారు. గురువారం డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో డెంగ్యూ దినోత్సవానికి సబంధించిన బ్యానర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రోగ్రామ్ ఆఫీసర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిదని తెలిపారు. దోమల నివారణ చర్యలైన నీటి నిల్వలను ప్రతివారం పరిశుభ్రం చేసుకోవటం, దోమతెరలు వాడటం, ప్రతీ శుక్రవారం డ్రై డేగా పాటించటం, పరిసరాల పరిశుభ్రత వల్ల దోమలను నివారించుకోవచ్చన్నారు. తద్వారా ఏడీస్ ఈజిప్టి దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూను నివారించుకోవచ్చన్నారు. నేడు ఉదయం 9 గంటలకు గుంటూరు, లాలాపేట పిహెచ్‌సి నుండి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ.శ్రావణ్‌బాబు, డాక్టర్ ఈ.అన్నపూర్ణ, జిల్లా మలేరియా అధికారి సుబ్బరాయణం, డాక్టర్ విజయప్రకాష్, డాక్టర్ జయరామకృష్ణ, డాక్టర్ ప్రియాంక పాల్గొన్నారు.

జాహ్నవి అంతరిక్ష ధృవతారగా ఎదగాలి

ప్రజాశక్తి-గుంటూరు



జాహ్నవిని అభినందిస్తున్న శాంతమూర్తి

అంతరిక్ష పరిశోధనలో జాహ్నవి దంగేటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జి.శాంతమూరి చిల్డ్రన్స్ స్పేస్‌క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి అన్నారు. అమెరికా, అలబామాలోని కెన్నెడి స్పేస్ సెంటర్ నాసా అంతర్జాతీయ వాయు, అంతరిక్ష శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేసి ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా జాహ్నవి దంగేటి నిలిచిందని శాంతమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా జి.శాంతమూర్తిని వారి స్వగృ హంలో జాహ్నవి మర్యాద పూర్వకంగా కలిసింది. స్పేస్ క్లబ్‌లో సభ్యురాలిగా చేరినట్లు శాంతమూర్తి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన జాహ్నవిని శాలువాతో సత్కరించి, మెమోంటో అందజేశారు.



ఎన్‌సిసి విద్యార్థులతో కళాశాల ఛైర్మన్, అధ్యాపకులు

ఎన్‌సిసి పరీక్షల్లో హిందూ ఫార్మసీ క్యాడెట్ల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థులు గుంటూరులో నిర్వహించిన ఎన్‌సిసి బి.సర్టిఫికెట్ పరీక్షా ఫలితాల్లో 17 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు. పరీక్షకు 17 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 10 మంది ఎ గ్రేడ్, 7గురు బిగ్రేడ్‌తో ఉత్తీర్ణత సాధించినట్లు తెలియచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌సిసి 'బి' సర్టిఫికేట్‌లో ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదన రావు మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, శిక్షణ సిబ్బందికి తమ అభినందనలు తెలియచేశారు. ఎన్‌సిసి శిక్షణ పొందిన విద్యార్థులకు జాతీయ భావం, క్రమశిక్షణ కలిగి ఉంటారన్నారు. వీరందరికీ ఉన్నతవిద్య, ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష , ఓఎస్‌డి. డాక్టర్ పి. సీతారామయ్య, ఎన్‌సిసి ఏఎన్‌ఒ లెఫ్టినెంట్ సిహెచ్.అజిత్‌బాబు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.